## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:350 | శనివారం జూలై 25, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## కేంద్ర క్యాబినెట్ కీలక భేటీ..

### లీకులకు చెక్ పెట్టే బిల్లుపై చర్చ

- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశం.
- పేపర్ లీకులకు అడ్డుకట్ట వేసే కొత్త బిల్లుపై చర్చ.
- కఠిన శిక్షలు, భారీ జరిమానాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ప్రతిపాదన.
- క్యాబినెట్ సూచనలతో బిల్లుకు తుదిరూపం ఇవ్వనున్న కేంద్రం.

2లో



## పేపర్ లీక్ చేస్తే పదేళ్ల జైలు, రూ.10కోట్ల జరిమానా?:

### బిల్లుకు క్యాబినెట్ ఆమోదం

పేపర్ లీకులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన చట్టాన్ని సవరించేందుకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు సంబంధిత వర్గాల సమాచారం. ముఖ్యంగా ప్రశ్నపత్రాల లీక్‌ల ఘటనలో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ముసాయిదా బిల్లును రూపొందించినట్లు తెలుస్తోంది. పేజి 2లో ▶

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు

### ఉన్నతాధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు






డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు సంబంధించి ఏ ఘటనకైనా యాజమాన్యాన్నే బాధ్యులను చేయాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో క్యాంపస్ బయట జరిగే యాక్టివిటీని గుర్తించి సమాచారాన్ని అందించే వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలకు అధికారంతో పాటు బాధ్యతను అప్పగించాలని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గుర్తించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకునేలా చూడాలని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు విద్యాసంస్థల ఆవరణలో టోల్ ఫ్రీ నెంబర్, ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. గుర్తించడం, మాన్పించడం, శిక్షించడం.. ఈ మూడు దశలను సమర్థవరంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం తెలిపారు. డ్రగ్స్ స్వీకరించి పట్టుబడితే డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని అన్నారు. తరచూ పట్టుబడితే కఠినంగా శిక్షించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు అవసరమైతే చట్టాన్ని రూపొందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

### 20 ఏళ్లకు సరిపడా

## బొగ్గు నిల్వలు



- విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్లుగా ఏర్పాట్లు
- క్షేత్రస్థాయి పర్యటనలతో సమీక్షిస్తున్నాం
- భద్రాద్రి జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి

సింగరేణి బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే సంస్థ ఉనికికే తీవ్ర ప్రమాదమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. భద్రాద్రి జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేలంలో పాల్గొనకపోవడం వల్లే రెండు బొగ్గు బ్లాకులు ప్రైవేటు పరం అయ్యాయని, తమ ప్రభుత్వం వచ్చాక ఈ పరిస్థితిని మార్చి సింగరేణిని వేలం పాటల్లో పాల్గొనేలా అనుమతులు ఇచ్చామని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా రాబోయే 20 సంవత్సరాలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందులో భాగంగానే ఈ క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకుపోయిన బకాయిలను తాము అధికారంలోకి వచ్చాక సమన్వయంతో సరిచేస్తున్నామని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం బిఆర్ఎస్, బిజెపిలు అధికారంలో ఉన్నప్పుడు నోరు మెదపకుండా, తాడిచెర్ల బ్లాక్‌ను అడ్డుపెట్టుకుని ఇప్పుడు సింగరేణిపై నకిలీ ప్రేమ ఒలకబోస్తున్నారని, ఈ విషయాన్ని కార్మికులు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్‌కు తగ్గట్టుగా సరైన ప్రణాళికలు రూపొందించకపోవడం వల్లే నేడు తీవ్ర బొగ్గు కొరతను ఎదుర్కోవాల్సి వస్తోందని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని స్పష్టం చేశారు. పేజి 2లో ▶




## పార్వతీపురం మన్యం జిల్లాకు కుంకీ ఏనుగులు

### మంగళగిరి వద్ద స్వాగతించిన డిప్యూటి సిఎం పవన్



పలమనేరు ముసలిమడుగు ఎలిఫెంట్ క్యాంపు నుంచి జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులను పార్వతీపురం మన్యం జిల్లాకు అటవీశాఖ అధికారులు తరలిస్తున్నారు. సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల క్యాంపుకు తరలించనున్నారు. మన్యం జిల్లాకు వెళ్లే మార్గంలో మంగళగిరిలోని డిప్యూటీ సీఎం కార్యాలయం వద్దకు రెండు కుంకీ ఏనుగులు చేరుకున్నాయి. పేజి 2లో ▶

## ఆ వార్తలు అవాస్తవం..

### బీఆర్‌ఎస్‌లోనే ఉంటా: ఎమ్మెల్యే మల్లారెడ్డి



రసూల్‌పురా (హైదరాబాద్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భవిష్యత్తులో ముఖ్యమంత్రి అవుతారని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జోస్యం చెప్పారు. శుక్రవారం కంటోన్మెంట్ జయనగర్ కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయం ఆవరణలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో కలిసి మల్లారెడ్డి కేక్ కోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని.. పేజి 2లో ▶

# సంపాదకీయం

## పగ్గాలున్నా పరుగులు ఆపలేరు!

ఊహించినవీ ఉద్దేశించినవీ యథాతథంగా జరగటం మానవజీవితంలో చాలా అరుదు. ఉద్దేశాలు, ఊహలు లేకుండా వ్యక్తులూ ఉండరు. బృందాలూ ఉండవు. కానీ చాలా సందర్భాల్లో వారు ఊహించని, కోరుకోని ఫలితాలు కలుగుతూ ఉంటాయి. అందుకే సంఘటనలను వ్యక్తుల సదుద్దేశాలు, దురుద్దేశాల ఆధారంగా అర్థంచేసుకోటానికి ప్రయత్నిస్తే మనముందు ఎప్పుడూ అసమగ్రచిత్రమే కనపడుతుంది. సోషల్ మీడియాను అభివృద్ధి చేసినవారు ఉద్దేశించింది ఒకటి. జరుగుతోంది మరొకటి. ప్రపంచవ్యాప్తంగా నియంతృత్వాలనూ నిరంకుశ ధోరణులను వ్యతిరేకించే వ్యక్తులకూ శక్తులకూ సోషల్‌మీడియా వేదిక అవుతుందని ఆ మీడియా రూపకర్తలు అనుకోలేదు. మన కళ్లెదుట తీవ్రమవుతున్న కాక్రోచ్ ఉద్యమమే దీనికి నిదర్శనం. ఇప్పటికీ సోషల్ మీడియా యాజమాన్యాల లక్ష్యాలు వేరు. వారి ప్రధాన ఉద్దేశం లాభాలను పొందటమే కావచ్చు. కానీ దానికి భిన్నమైన రాజకీయ లక్ష్యాలకు సోషల్ మీడియా ఆలంబనగా మారుతోంది. అననుకూల భావాలను, ప్రభుత్వాలను ఇబ్బందిపెట్టే రాజకీయ లక్ష్యాలను సోషల్ మీడియా వేదికలపైకి రాకుండా చూడటానికి ఎన్ని వడపోతలూ, జల్లెడలూ పెట్టినా వాటిని నిరోధించలేని స్థాయికి పరిస్థితి వెళ్లింది. కోట్లాదిమందికి భావ భాగస్వామ్యం కల్పించే వేదికలను సృష్టించిన తర్వాత, వ్యాపారమంతా దాని చుట్టూ కేంద్రీకృతమైన తర్వాత అనుకున్నట్లుగా వాటిని నియంత్రించటం ఒకపట్టాన సాధ్యంకాదు. బహుశా మానవచరిత్రలోనే ఇంత విస్తృతస్థాయిలో భావాల మార్పిడికి, భావాల సంఘర్షణకు వందల కోట్ల మందికి అవకాశం కల్పించటం ఎప్పుడూ జరగలేదు. గనులు, భూములు, ఫ్యాక్టరీల మీద ఆధిపత్యం ఉన్నవాళ్లకు సమాజంలో ఉన్న భావాల మీద కూడా ఆధిపత్యం ఉంటుందని కారల్ మార్క్స్ ఎప్పుడో సూత్రీకరించారు. అంటే ఆ భావాలు సంపదపై ఆధిపత్యాన్ని కొనసాగించటానికి దోహదం చేస్తాయనీ ఆ ఆధిపత్యం సహజసిద్ధమైందన్న భ్రమలో అవి ఉంచుతాయనీ ఆయన చెప్పింది స్థూలంగా నిజమే కావచ్చు. కానీ సోషల్ మీడియా ఆ భావాల పట్టుని కొంతమేరకు కదిలేలా చేయగలుగుతోంది. కోట్లాది గొంతుకలను అనుకున్న రీతిలో నియంత్రించలేని విధంగా దాంట్లో ఏర్పాటు ఉండటమే దీనికి కారణం. దాని పునాదే కోట్లాది అభిరుచులు, ఆకాంక్షలు, భావాలు, ఉద్దేశాలపై ఆధారపడి ఉంది. గతంలో ఎప్పుడూ ఇంతటి వైవిధ్య, విశాల వేదిక ప్రజలకు అందుబాటులో లేదు. సార్వజనీన ఓటుహక్కులా భావవ్యక్తీకరణ సార్వజనీనం అయిపోతోంది.

విదేశీ విరాళాలను క్రమబద్ధీకరించే పేరిట దేశంలో స్వచ్ఛంద సంస్థలన్నిటినీ ఏదోవిధంగా నియంత్రించి, అవి ప్రభుత్వ విధానాలను ప్రశ్నించలేని పరిస్థితిని సృష్టించిన తర్వాత సోషల్ మీడియానే అసమ్మతులకూ, అసంతృప్తులకూ వేదికగా మారక తప్పటంలేదు. టీవీలూ, పత్రికలూ తమ గొంతుకలకు పాక్షికంగానే అవకాశం కల్పిస్తున్నాయన్న భావనకు వచ్చిన తర్వాత అన్ని దేశాల్లోనూ యువత సోషల్ మీడియానే ఆసరాగా చేసుకుని ప్రభుత్వాలను ప్రశ్నించటం ప్రారంభమైంది. పాలకులు చేస్తున్న తప్పులకు జవాబుదారీతనం కోసం డిమాండు చేస్తూ పదవుల నుంచి దిగిపోవాలని కోరటమూ ఎక్కువైంది. పనీపాటాలేని కొందరు యువత సోషల్‌మీడియా ద్వారా అనవసరంగా యాగీ చేస్తున్నారనీ, సమాజ జీవనానికి వారు బొద్దింకలుగా మారారని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యలు చేసినట్లుగా వచ్చిన వార్తలు దావానలంగా మారి ఒక ఉద్యమరూపాన్ని సంతరించుకోవటం మన దేశంలో ఎన్నడూ జరగలేదు. సోషల్ మీడియా ద్వారా ప్రజలు సంఘటితమవ్వటం కొద్దికాలమే ఉండొచ్చు. అన్యాయాలనూ, అక్రమాలనూ ప్రశ్నించే భావాల వేడి కొద్దికాలం తర్వాత చల్లబడనూ వచ్చు. కాక్రోచ్ ఉద్యమం ఉధృతీ తగ్గొచ్చు. కానీ సంప్రదాయ ప్రతిపక్షాలకు విశ్వసనీయత అంతంతమాత్రంగా ఉన్నప్పుడు తాత్కాలిక ఉద్యమాలు సైతం ప్రజాస్వామ్యాన్ని ఎంతోకొంత మేరకు నిలబెడతాయి. పాలకులను జవాబుదారీ పీఠం ఎక్కేలా చేయగలుగుతాయి. నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అవ్వటానికి పరిహారంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని కోరటాన్ని ఈ కోణం నుంచే చూడాలి. నైతిక బాధ్యతే లేకపోతే ప్రజాస్వామ్యానికి అర్థమే ఉండదు.

సమాజంలో అన్ని వ్యవస్థలను ఒకే భావజాలానికి అనుగుణంగా మార్చివేసి, అసమ్మతిలేకుండా చేయటానికి గట్టిగా ప్రయత్నాలు జరిగిన చోట వాటిని వ్యతిరేకించటానికి సోషల్ మీడియానే ప్రధాన వాహికగా పనిచేసింది. అరబ్ స్ప్రింగ్ (2010--2012) పేరిట ట్యునీషియా, ఈజిప్టు, లిబియా, యెమెన్‌ల్లో జరిగిన ఆందోళనల్లో సోషల్‌మీడియా నిర్వహించిన పాత్రపై ఎన్నో విశ్లేషణలు వచ్చాయి. ప్రజాస్వామ్యం, జవాబుదారీతనం కోసమే యువత అక్కడ వీధులకు ఎక్కింది. హాంకాంగ్‌లో 2019 నాటి ప్రజాస్వామ్య ఉద్యమం, ఫ్రైడేస్ ఫర్ ఫ్యూచర్ పేరుతో వాతావరణ మార్పులపై 150కి పైగా దేశాల్లో జరిగిన ఆందోళనలు, 2011 నాటి అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం, శ్రీలంకలో ఆర్థిక సంక్షోభానికి వ్యతిరేకంగా సాగిన నిరసనలు, బంగ్లాదేశ్ విద్యార్థుల ఆందోళనలు, నేపాల్‌లో తిరుగుబాటు, కెన్యాలో జెన్--జీ ఉద్యమం లాంటివన్నీ సోషల్ మీడియానే అధికంగా ఉపయోగించుకున్నాయి. సోషల్ మీడియా వల్ల అంతా మంచే జరుగుతోందా? చెడు జరగటం లేదా? అని తర్కించుకుంటే వచ్చే సమాధానం భిన్నంగానే ఉంటుంది. ప్రజాస్వామ్యంలో అభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛను ఆధారంచేసుకుని హిట్లర్, ముసోలినీ లాంటి నియంతలు రాజ్యాధిపతులయ్యారు. మత, తెగ ఉద్వేగాలను రెచ్చగొట్టి ప్రజల ఊచకోతకు కారణమైన సంకుచితత్వ నేతలూ ప్రజాస్వామ్యాన్ని ఉపయోగించుకునే అధికార పీఠాలను ఎక్కారు. నిరంతరం ఒక మతాన్ని బూచీగా చూపించి ఆ మతానికి చెందిన ప్రజలను అభద్రతతో జీవించేలా చేస్తున్న నేతలూ ప్రజాస్వామ్యం ఆసరాతోనే వరుసగా ఎన్నికవుతున్నారు. ఈ విపరీతాలూ అనర్థాలూ ఉన్నంత మాత్రాన మొత్తం ప్రజాస్వామ్యాన్నే పక్కన పెట్టలేం. ప్రజాస్వామ్య రాజకీయాలతోనే వాటిని ఎదుర్కొనటానికీ, ఓడించటానికీ ప్రయత్నాలూ, ఉద్యమాలూ జరిగాయి. సోషల్ మీడియాకూ ఇదే వర్తిస్తుంది. చక్రవర్తులూ రాజులూ పాదుషాలూ నవాబులూ అధికారం చలాయిస్తున్న కాలంలో పన్నులు కట్టే వ్యాపారులు.. మాకూ ప్రభుత్వ పాలనలో ప్రాతినిధ్యం ఉండాలని డిమాండు చేయటంతో ప్రజాస్వామ్యానికి బీజాలు పడ్డాయి. పన్నులు కట్టే వారికి ఓటు హక్కుని కల్పించాలన్న భావనతోనే ప్రాతినిధ్యపాలనా పద్ధతి మొదలైంది. భారత రాజ్యాంగ పరిషత్తుకు జరిగిన పరోక్ష ఎన్నికల్లో కూడా ఓటువేసే హక్కు ఆనాడు పన్నులు కట్టే వారికే దక్కింది. ఆనాటికి వాళ్ల సంఖ్య జనాభాలో 10 నుంచి 15 శాతం లోపే ఉంది.

ప్రపంచవ్యాప్తంగా ఇంత పరిమితంగా మొదలైన ప్రజాస్వామ్యం అనుకోని విధంగా అందరికీ ఓటుహక్కు కల్పించటానికి కారణమైంది. వ్యాపారవర్గం ఉద్దేశం ఒకటి, వివిధ పరిణామాల కలయికతో జరిగింది మరొకటి. పారిశ్రామిక విప్లవం మొదలైన తర్వాత ఫ్యాక్టరీలు పుట్టుకొచ్చి, వాటితో పాటు కార్మికులు పెరిగిన తర్వాత వాళ్ల పోరాటాలతో ఓటుహక్కుని విస్తరించక తప్పలేదు. స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య సంబంధాల కోసమూ, ఫొటోలను, సందేశాలను, వ్యక్తిగత వివరాలను పంచుకోటానికీ, ఆన్‌లైన్ ద్వారా అభిరుచుల కలబోతల కోసం మొదలైన సోషల్‌మీడియా... రాజకీయ బల సమీకరణలకూ, పౌరుల విస్తృత కార్యాచరణకూ, పర్యావరణ పరిరక్షణ ఉద్యమాలకూ వేదికై ప్రభుత్వాలను గద్దె దింపే స్థాయికి చేరుకుంటుందని ఒకప్పుడు ఊహించలేదు. అందుకే ప్రాచీన చరిత్రలోనైనా, ఆధునిక చరిత్రలోనైనా ఊహించని, ఉద్దేశించని ఫలితాలను విశ్లేషించటమే చాలా కీలకం. రష్యన్ మహారచయిత టాల్‌స్టాయ్ తన మహోన్నత రచనైన యుద్ధం--శాంతి నవలలో కూడా దీన్నే ప్రధానంగా చెబుతారు. టాల్‌స్టాయ్ ప్రకారం.. వ్యక్తులు ఒక ఉద్దేశంతో చర్యలు చేపడతారు. కానీ ఆ చర్యల తుదిఫలితాలు వారి నియంత్రణలో ఉండవు. లక్షలాది మంది చర్యలు పరస్పరం కలిసిపోయి, పరస్పరం ప్రభావితమై ఎవరూ ఊహించని ఫలితాలను సృష్టిస్తాయి. వ్యక్తుల సంకల్పాలు చాలా ముఖ్యమైనా వాటిని బట్టే పూర్తిగా చరిత్రను వివరించలేం. సోషల్ మీడియాను ఈ దృష్టి నుంచి చూస్తేనే దాని పాత్ర అర్థం అవుతుంది. దాని సృష్టికర్తలు ఊహించని పరిణామాలకే అది ఊతం ఇస్తోంది.

సోషల్‌మీడియాలో వివిధ వయస్సుల వాళ్లు క్రియాశీలకంగా ఉన్నా అవసరమైనప్పుడు కార్యాచరణకు అడుగులు వేసేది యువతే.

## పార్వతీపురం మన్యం జిల్లాకు కుంకీ ఏనుగులు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కుంకీ ఏనుగులకు స్వాగతం పలికి, ఆహారం అందించారు. అనంతరం మన్యం జిల్లా గుచ్ఛిమి క్యాంపునకు ఏనుగులు పయనమయ్యాయి. గురువారం సాయంత్రమే పార్వతీపురం జిల్లాకు తరలించేందుకు ముసలిమడుగు క్యాంపు నుంచి రెండు కుంకీ ఏనుగులను అటవీ శాఖ అధికారులు లారీల్లో ఎక్కించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో ఏనుగుల తరలింపును చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కొనసాగుతున్న ఏనుగుల దాడులను నియంత్రించేందుకు గుచ్ఛిమి వద్ద ప్రత్యేక ఎలిఫెంట్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ ఎలిఫెంట్ క్యాంపు ఆగస్టు 12న ఏనుగుల దినోత్సవం సందర్భంగా అధికారికంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానుంది. కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అటవీ శాఖ అధికారి చలపతిరావు తెలిపారు. పలమనేరు ప్రాంతంలో ఏనుగుల గుంపును కంట్రోల్ చేసే నేర్పు వీటికి ఉందన్నారు. పలు సందర్భాల్లో వీటి పని తీరుతో పంటలను కాపాడాయని చెప్పుకొచ్చారు. గతంలోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కర్ణాటక ప్రభుత్వంతో ఈ కుంకీ ఏనుగులపై ఒప్పందం చేసుకున్నారని అన్నారు. 16 నెలల అభిమన్యుని ఏపీకి కర్ణాటక ప్రభుత్వం కానుకగా ఇచ్చిందన్నారు. ఇప్పుడు జయంత్, అభిమన్యుల ద్వారా మన్యం ప్రాంతంలో కూడా ఏనుగుల గుంపును నిలువరిస్తామని తెలిపారు. ఆ ప్రాంతంలో ప్రజలకు, పొలాలకు రక్షణగా కుంకీ ఏనుగులు నిలుస్తాయని చలపతిరావు వెల్లడించారు.

## 20 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు

మొదటిపేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిని భట్టితదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. గనిలోకి స్వయంగా వెళ్లి బొగ్గు నాణ్యతను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తి, గని పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించాను. రాష్ట్ర భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వేలం ప్రక్రియలో చురుగ్గా పాల్గొని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకోవాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడం శుభపరిణామం. అలాగే భవిష్యత్ అవసరాల దృష్ట్యా పీకే ఓసీ డీప్ సైడ్ బ్లాక్ కూడా సింగరేణికే దక్కేలా మన ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని హామీ ఇస్తున్నట్లు వెల్లడించారు. సింగరేణి ప్రయోజనాల పరిరక్షణెళి మన ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భట్టి అన్నారు.

## ఆ వార్తలు అవాస్తవం..

### బీఆర్ఎస్‌లోనే ఉంటా: ఎమ్మెల్యే మల్లారెడ్డి

మొదటిపేజీ తరువాయి

పార్టీని వీడుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. యూనివర్సిటీల ఏర్పాటు విషయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి కేంద్ర పెద్దలను కలిశామన్నారు. దాన్ని రాజకీయ కోణంలో చూస్తూ తాను భాజపాలో చేరుతున్నట్లు వక్రీకరించారని చెప్పారు.

## పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదు

**రాష్ట్ర అభివృద్ధి కోసమే పవన్ పార్టీ ఏర్పాటు**

**ఎపిని విభజించి నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారు**

**పార్టీలో గ్రూపులు లేవు..ఉన్నదంతతా పవన్ కళ్యాణ్ గ్రూపు మాత్రమే**

**స్వార్థ రాజకీయాలకు జనసేన దూరం...అలాంటివి ప్రోత్సహించదు**

**కార్యకర్తలే మన పత్రికలు, ఛానళ్లు కూడా**

**విజయవాడ జనసేన పార్టీ నేతల సమీక్షా సమావేశంలో నాదెండ్ల మనోహర్**

విజయవాడ,జూలై24: జనసేన పార్టీ బలోపేతం కోసం ఎంతోమంది పని చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర హితం కోసం కూటమి ధర్మానికి కట్టుబడి అందరూ కలిసి పని చేశారని చెప్పారు. జనసేన.. ఏనాడు స్వార్థ రాజకీయాలను ప్రోత్సహించలేదని.. ఆ ఆలోచన కూడా చేయలేదని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పని చేసే వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. అంతా కలిసి కట్టుగా ఉండటం వల్లే ఈ ప్రస్థానం కొనసాగిస్తున్నామన్నారు.


శుక్రవారం విజయవాడలోని తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల జనసేన నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి ఏపీకి అవసరమైన నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. పవన్ కల్యాణ్ పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదని.. యువతను, మహిళలను చైతన్యపరిచేలా జనసేన పార్టీ తొలి అడుగులు వేసిందన్నారు. విజయవాడ నగరం ఉద్యమాల గడ్డ అని.. రాజకీయ చైతన్యానికి మరోపేరని మంత్రి అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయవాడ నాయకులకు గుర్తింపు ఉండేదన్నారు. మూడు రాజధానులని వైసీపీ అధినేత జగన్ రెడ్డి ప్రకటిస్తే.. జనసేన ఉద్యమం చేసిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన పార్టీ జనసేన అని తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి చాలా మంది భయపడ్డారని.. జనసేనలో వీర మహిళలు, జన సైనికులు ధైర్యంగా నిలబడ్డారన్నారు. విజయవాడ కార్పొరేషన్‌లో 34 స్థానాల్లో నిలబడ్డారని.. క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొని నిలబడిన తీరు ఆదర్శమని కొనియాడారు.పార్టీలో ఉన్న కార్యకర్తల మాట నాయకులు వినాలని.. ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరూ నోరు జారవద్దని, అనవసర రాద్ధాంతాలు చేయవద్దని సూచించారు. జనసేనలో మరో గ్రూపు లేదని... ఎవరైనా పవన్ కల్యాణ్ గ్రూపే అని చెప్పుకొచ్చారు. 'కూటమిలో మనం ఉన్నాం.. కలిసికట్టుగా పనిచేయాలి. అభిప్రాయబేధాలు ఉంటే కూర్చుని, చర్చించి పరిష్కరించుకోండి. జనసేన సభ్యత్వం నమోదులో కీలకంగా చాలా మంది పని చేశారు. జనవాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో జనవాణిని నిర్వహించాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాన్ని బలంగా తిప్పి కొట్టాలి. మనకు పత్రికలు, ఛానళ్లు లేవు.. కార్యకర్తలే మన మీడియా. పవన్ ఆలోచనలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి' అంటూ పిలుపునిచ్చారు.

నేడు పంచాయతీ రాజ్ శాఖను దేశంలోనే రెండో స్థానంలో పవన్ కల్యాణ్ నిలబెట్టారని మంత్రి తెలిపారు. విజయవాడలోని 64 డివిజన్లలో జనసేన బలోపేతం కావాలన్నారు. కేవలం బీఫాం తెచ్చుకుని నిలబడితే గెలుపు రాదని.. కూటమిలో ఉన్నాం కాబట్టి అందరినీ కలుపుకుని వెళ్లాలని సూచించారు. ఎక్కడ జనసేన సీట్లు తీసుకోవాలి, ఎక్కడ పోటీ చేయాలనేది అధినేత పవన్ కల్యాణ్ అంతిమంగా నిర్ణయిస్తారన్నారు. అన్ని ప్రాంతాల్లో త్వరలోనే జనసేనాని కమిటీలను ప్రకటిస్తారన్నారు. గతంలో జనసేనకు వచ్చిన ఓట్లు, సీట్లను పరిశీలించి.. కొత్త ప్రణాళికతో ముందుకు సాగాలని నేతలకు మంత్రి నాదెండ్ల మనోహర్ నిర్దేశిరచారు.జనసేన పార్టీ కోసం గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు సొంతంగా పనిచేశారని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర బాగు కోసం కూటమి విజయం సాధించాలని అందరం కలిసి పని చేశామని చెప్పారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం అంతా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మిత్రపక్ష పార్టీల నేతలను కలుపుకుని ముందుకు సాగాలని నేతలకు సూచించారు.పార్టీ కోసం పని చేసే వారిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ గుర్తించి ప్రోత్సహిస్తారని మంత్రి తెలిపారు. జనసేన పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లేలా పని చేయాలని అన్నారు. జనసేన పార్టీ బలం పెంచుకోవడం ద్వారా ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. నేడు జనసేనలో ఎంతోమంది సామాన్య కార్యకర్తగా పని చేసి వివిధ హోదాలు సంపాదించారన్నారు. రాష్ట్రంలో వైసీపీ వంటి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేలా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ కార్పొరేషన్‌లో కూటమి పార్టీ విజయకేతనం ఎగురవేయాలని కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే బొలిశెట్టి , సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, రావి సౌజన్యతో పాటు విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## చదువే పిల్లలకు

### శాశ్వత ఆస్తి: సీఎం చంద్రబాబు






స్థానిక గిరిజనుల ఉద్యోగావకాశాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

**విద్యార్థుల ప్రోత్సాహం**

సభలో విద్యార్థుల ఆశయాలను సీఎం, మంత్రి లోకేష్ అభినందించారు. "డ్రగ్స్ వద్దు బ్రో" హ్యాండ్‌బుక్‌ను, "బడి కోసం డోనర్" వెబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. పాఠశాలలకు విరాళాలు ప్రకటించిన దాతలను సీఎం అభినందించారు.

**ప్రత్యక్ష పరిశీలన**

పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులు పరిశీలించి, స్మార్ట్ బోర్డు ద్వారా ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించారు. విద్యార్థులు నాటిన మొక్కల వివరాలను పరిశీలించి అభినందించారు.

**మధ్యాహ్న భోజనం**

కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజన నాణ్యతను అడిగి తెలుసుకుంటూ, సాయంత్రం వేళ కూడా చిక్కిలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర క్యాబినెట్ కీలక భేటీ..

మొదటిపేజీ తరువాయి

ప్రశ్నపత్రాల లీక్ ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ స్వయంగా హామీ ఇచ్చిన నేపథ్యంలో.. కేంద్ర క్యాబినెట్ శుక్రవారం సమావేశమైంది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరుగుతోన్న ఈ భేటీలో.. పేపర్ లీకులకు చెక్ పెట్టే దిశగా ముసాయిదా బిల్లుపై మంత్రులు చర్చిస్తున్నారు. ఈ నేరాలను అరికట్టేందుకు కఠిన శిక్షలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అంశాలపై చర్చలు జరుపుతున్నారు.

క్యాబినెట్ మంత్రుల సూచనల మేరకు ఈ ముసాయిదా బిల్లుకు తుదిరూపం ఇవ్వనున్నారు. ఈ బిల్లు గురించి గురువారం అర్ధరాత్రి ప్రధాని మోదీ ప్రత్యేక వీడియో సందేశం విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ బిల్లును వీలైనంత త్వరగా ఆమోదించేందుకు ప్రయత్నిస్తామని ప్రధాని తెలిపారు. వచ్చే సోమవారం దీన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టానికి కొన్ని సవరణలు చేసి ఈ బిల్లును తీసుకురానున్నారు. ప్రస్తుతం ఉన్న జైలు శిక్షలను మరింత పెంచడంతో పాటు దోషులకు భారీ జరిమానా విధించేలా చట్టాన్ని సవరించనున్నట్లు తెలుస్తోంది.

**కేంద్రంతో సీజేపీ చర్చలు..**

మరోవైపు, కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులతో కేంద్రం నేడు చర్చలు చేపట్టింది. దిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో సీజేపీ ప్రతినిధులతో కేంద్రమంత్రులు సమావేశమయ్యారు. నీట్ అంశంతో పాటు విద్యావ్యవస్థలో పలు సంస్కరణలపై వీరు చర్చించారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంతవరకు తాము ఆందోళనలను విరమించబోమని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పునరుద్ఘాటించారు.

## పేపర్ లీక్ చేస్తే పదేళ్ల జైలు, రూ.10కోట్ల జరిమానా?:

మొదటిపేజీ తరువాయి

ఈ బిల్లును క్యాబినెట్ ఆమోదించింది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టానికి కేంద్రం కీలక సవరణలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చట్టం కింద ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడిన వ్యక్తిగత కేసుల్లో దోషులకు 3–5 ఏళ్ల జైలు శిక్ష, రూ. 10లక్షల వరకు జరిమానాను విధిస్తున్నారు. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5–10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. ఈ శిక్షలు, జరిమానాలను భారీగా పెంచుతూ చట్టాన్ని సవరిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలపై శుక్రవారం జరిగిన క్యాబినెట్ భేటీలో చర్చలు జరిపారు. అనంతరం ఈ ముసాయిదా బిల్లును క్యాబినెట్ ఆమోదించింది.

ఇక, పేపర్ లీకులపై విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని మోదీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే దిల్లీ న్యాయస్థానంలో తొలి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటవ్వగా.. మరో నాలుగింటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. ఈ న్యాయస్థానాల పరిధిలో.. లీకులకు సంబంధించిన కేసుల విచారణను మూడు నెలల్లో పూర్తిచేసి దోషులకు శిక్ష విధించేలా బిల్లులో ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. వచ్చే వారం ఈ బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది.

నీట్ పేపర్ లీక్‌ను వ్యతిరేకిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళన ఉద్ధృతమైన నేపథ్యంలో కేంద్రం ఈ చర్యలకు ఉపక్రమించింది. లీకేజీ ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని స్వయంగా ప్రధాని మోదీ గురువారం అర్ధరాత్రి ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ బిల్లును వీలైనంత త్వరగా ఆమోదించేందుకు ప్రయత్నిస్తామని ప్రధాని తెలిపారు.

# వర్గ పోరాటాల ద్వారానే పార్టీ నిర్మాణం,

**•సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం,**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 24,**

నీట్ ప్రశ్నా పత్రాలు లీకేజీకి విద్యామంత్రి రాజీనామా చేయాలి కమ్యూనిస్టులు మతానికి వ్యతిరేకం కాదు, మతం పేరుతో జరిగే ఉన్మాదానికి మాత్రమే వ్యతిరేకం, సిపిఎం పార్టీ మండల కార్యాలయానికి కుర్చీలు ఫ్యాన్లు వితరణ,

పాలకవర్గాలు పెట్టుబడి వర్గానికి సామ్రాజ్యవాదులకు భూస్వాములకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుండటంతో కమ్యూనిస్టు పార్టీలు వాటికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ పని చేస్తున్నాయని వర్గ పోరాటాల ద్వారానే పార్టీ విస్తృతంగా నిర్మాణం చేపట్టాలని ఉదయం క్లాసు బోధించిన టీచర్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య కార్యకర్తలకు బోధించారు.

ఎరుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ గొల్లపూడి రాజారావు నగర్ గా శిక్షణ తరగతుల స్థల వేదికకు నామకరణం చేసి సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు తొలుత పార్టీ సీనియర్ నాయకులు గొల్లపూడి పెద కోటేశ్వరరావు శిక్షణా తరగతుల ప్రారంభ సూచికగా సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసాన్ని మధిర నియోజకవర్గ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో ఎన్నో ప్రశ్నాపత్రాలు లీకేజీలకు పాల్పడిందని అన్నారు. నీట్ ప్రశ్నా పత్రాలు లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ



మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పైన లాఠీచార్జి చేసిన పోలీసులను అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు సంవత్సరాలు తరబడి చదువుకొని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలు రాస్తే ప్రభుత్వాలు ప్రశ్న పత్రాల పేపర్లను ముందుగానే లీకేజీ చేసి అనంతరం విద్యార్థుల ఆందోళనలతో వాటిని రద్దు చేస్తామంటే విద్యార్థులు ఏమై పోవాలి, వాళ్ల పడ్డ కష్టం ఏం కావాలి, తల్లిదండ్రులు ఖర్చుపెట్టిన లక్షల రూపాయలు ఏమి అయిపోతాయో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు వ్యవహరించారు. పార్టీ కార్యక్రమం - పార్టీ విశిష్టత అనే క్లాసును దివ్వెల వీరయ్య బోధించారు. సిపిఎం పార్టీ ప్రజల సమస్యల కోసం ప్రజల అవసరాల కోసం పనిచేస్తుందని అన్నారు. ఎవరికీ ఏ కష్టం వచ్చినా ప్రజల తరపున పోరాటాలు చేసేది సిపిఎం పార్టీ అని అన్నారు. రాబోయే కాలమశీలో భవిష్యత్తు కమ్యూనిస్టు పార్టీలదే అని అన్నారు. మతం- మతోన్మాదం అనే క్లాసులు జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ బోధించారు. ప్రతి మనిషి తనకు నచ్చిన మతంలో ఉండవచ్చని ఎవరి మతం వారికి గొప్పదని ఎదుటివారి మతాన్ని కించపరచడం ద్వారా మత ఉన్మాదం రెచ్చగొట్టడం ద్వారా రాజకీయాలు నడపడం దేశ భవిష్యత్తుకు ప్రజలకు తీవ్రమైన ప్రమాదం అని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ గ్రహించాలని తెలియజేశారు. కాబట్టి కమ్యూనిస్టులు మతానికి వ్యతిరేకం కాదని మతం పేర జరిగే ఉన్మాదానికి మాత్రమే వ్యతిరేకులని అన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యాలయానికి తలపురెడ్డి సీతారామరెడ్డి, దివ్వెల కృష్ణమూర్తి మనమళ్లు, శీలం కోటిరెడ్డి, ఉన్నం శ్రీనివాసరావు, పొట్టేటి వెంకటనారాయణరెడ్డి, బోజడ్ల ప్రభాకర్, కూడే లి నాగేశ్వరరావు, వల్లభనేని హరిప్రసాద్ 130 కుర్చీలు ఏడు ఫ్యాన్లు దాతలు వితరణ చేశారు. దాతలను డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, దివ్వెల వీరయ్య, మద్దాల ప్రభాకర్ వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో నల్లమోతు హనుమంతరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, కన్నెబోయిన శ్రీను, షేక్ లాలా, దూదిగశీ బసవయ్య, మేడగాని తిరుపతిరావు, కూడెల్లి నాగేశ్వరరావు, చిత్తారు కిషోర్, దివ్వెల వీరాంజనేయులు, రామిశెట్టి కోటేశ్వరరావు, అజ్మీర చంద్రు, బేతి శ్రీనివాసరావు, మందడపు ప్రభాకర్, గోధుమ వెంకటేశ్వరరావు, గొబ్బూరు కృష్ణంరాజు, షేక్ మస్తాన్, కొండేపాటి శివయ్య, నాగలవంచ సత్యనారాయణరెడ్డి, షేక్ జానీ, గొల్లపూడి లక్ష్మి, షేక్ కరీం, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మహిళా నాయకురాలు కనగాల చైతన్య - తన ప్రాధమిక సభ్యత్వం కు రాజీనామా.

**జనసముద్రం న్యూస్ జూలై 24 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

ఆరంభం నుండి దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీ జెండా నీడన ఉన్న కార్యకర్తల నిరాశ నిస్పృహలకు లోను కావడంతో స్వయంగా నేను కూడా గత రెండు సంవత్సరాల నుండి అనుభవిస్తున్న మానసిక శోభను అధిగమించలేక చివరికి కాంగ్రెస్ పార్టీ వీడే పరిస్థితి ఏర్పడటం బాధాకరం అయినప్పటికీ 8 సంవత్సరాల అనుభవాన్ని వీడి కాంగ్రెస్ పార్టీని వీడుతూ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్న చైతన్య తెలిపారు. కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ అసలైన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయం చూస్తూ ఉండలేక తప్పు కుంటున్నట్లు తెలిపారు.

ఇటీవల కాలంలో భద్రాచలం నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి వచ్చిన కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో పెత్తనం చెలాయిస్తూ పదవులు అనుభవిస్తూ ఉండడం చాలా బాధాకరం అనిపిస్తుంది.

కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలకు న్యాయం జరగాలని కాంగ్రెస్ పార్టీ భద్రాచలం



నియోజకవర్గం మీద దృష్టి పెట్టాలని లేదంటే పార్టీ ఉనికి కోల్పోయే పరిస్థితి ఉందని అన్నారు.

ఇన్ని రోజులు నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి మరియు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.

# రైతన్నలకు అండగా రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు

**జనసముద్రం న్యూస్ -- మెట్‌పల్లి మండల ప్రతినిధి", జూలై 24:**

మెట్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు నాలుగు నియోజకవర్గాలకు చెందిన రైతులు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావును కలిసి తమ సమస్యలను వివరించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోతున్నాయని, సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడేందుకు అత్యవసరంగా ఒక టీఎంసీ సాగునీటిని విడుదల చేయాలని వారు జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకువచ్చారు.

రైతుల సమస్యలను విన్న జువ్వాడి నర్సింగరావు వెంటనే స్పందించి, రైతన్నల సమక్షంలోనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వారి సమస్యలను వివరించారు. అనంతరం సంబంధిత మంత్రులతో మాట్లాడి రైతుల ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రులు, అధికారులు సానుకూలంగా స్పందించి రైతులకు అవసరమైన సాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



తమ సమస్యలపై వెంటనే స్పందించి, అధికారులతో పాటు మంత్రులతో మాట్లాడి పరిష్కారం కోసం చొరవ చూపిన రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావును రైతులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు గారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి, పిడుగు తిరుపతి రెడ్డి, మెట్‌పల్లి మండల కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగిటి రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “అనుకోలేదు పాట విడుదల

**•విడుదల చేసిన గోధూరు గ్రామ ప్రజలు.**

**•(టీ జీ ఆర్ ఎఫ్ ఓ ఎల్ కె ) చానల్లో విడుదల.**

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మెట్ పల్లి: జులై 24:**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు గ్రామంలో శుక్రవారం రోజు ఉదయం అనుకోలేదు అనే ఫాదర్ ఎమోషనల్ పాట ను ( టీ జీ ఆర్ ఎఫ్ ఓ ఎల్ కె ) యూట్యూబ్ ఛానళ్లలో గోధూరు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో విడుదల చేశారు. నవ మాసాలు మోసి కని పెంచిన తల్లి దండ్రులను పిల్లలు పెద్దవారు అయ్యాక ఏం చేస్తున్నారు అనే నేపద్యం లో పాటను చిత్రీకరించారు. సినీ నటులు గోధూరు మురళి






పర్యావ్3క్షణంలో పాట చిత్రీకరించడం జరిగింది. పాట రచన, గానం, డా. గూరుడు గణేష్, స్వర కల్పన ,పాటకు దర్శకత్వం తేలుకంటి గంగాధర్ చేశారు, నటి నటులు తల్లిపాత్రలో సుజాత, తండ్రి పాత్రలో డా. గణేష్, కొడుకుల పాత్రలో డా. భూరం సంజీవ్, ఎషమేనీ గణేష్, కోడళ్ళు గా ,అలేఖ్య, సత్తమ్మ నటించారు మరియు గోధుర్ టీవీ ఫేం గోపు లలిత, భూరం నారాయణ, తాటికొండ పవన్, నటించారు జూనియర్ నటులు గూరుడు అభిరామ్, గూరుడు శ్రీహాన్స్ అద్భుతంగా నటించారు. ఈ పాటకు కెమెరా, గని పటేల్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ గోదూరు గ్రామం కళలకు పుట్టిన ఇల్లు అని ,గోదూరు గ్రామం. లో నటి నటులకు కొదవ లేదు అని గోదూరు ఒక మినీ ఇండస్ట్రీ అవుతుందని అన్నారు. గోధుమలు 60 ఏళ్ల పైబడిన తల్లులు కూడా సెలబ్రెటీలుగా మారిపోయారని గుర్తు చేశారు. ఇట్టి పాట విడుదల కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బండి రాజేష్ ,ఉప సర్పంచ్ ఓంకార్ లక్ష్మణ్ ,మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, మాజీ సర్పంచులు, వేముల లింగారెడ్డి, చెట్ల చంద్ర శేఖర్ గౌడ్, సినీ నటులు గోదూరు మురళి, భూరం నారాయణ తాటికొండ పవన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు గ్రామ ప్రజల చేతుల మీద విడుదల చేయడం జరిగింది అన్నారు.

# కీసర డివిజన్ 1,పరిధిలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ..





**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జానసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**

కీసర డివిజన్ 1,పరిధిలోని అంకిరెడ్డిపల్లి, నర్సంపల్లి, యాద్గిరిపల్లి మరియు తిమ్మాయిపల్లి గ్రామాల్లో ఈరోజు 'ప్రత్యేక ఓటరు జాబితా సవరణ' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ పర్యటనతో పైన పేర్కొన్న అన్ని గ్రామాలలో 100% ఎస్.ఐ.ఆర్ ప్రోగ్రామ్ విజయవంతంగా పూర్తయింది.

ఈ సందర్భంగా, రాత్రింబవళ్లు కష్టపడి సర్వేను వంద శాతం పూర్తి చేసిన బి.ఎల్.ఓ లను కీసర డివిజన్-1 అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జీలుగా నల్ల మధుసూదన్ రెడ్డి, ఎం. జంగయ్య యాదవ్, పిన్నింటి కృష్ణారెడ్డి, టి. లక్ష్మణ్ శర్మ వ్యవహరించగా, దీనికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. వరకాంత్ రెడ్డి, ముద్దం మల్లేష్ యాదవ్, మచ్చని శ్రీశైలం యాదవ్, పొచబోయిన రాజు, వెంకట్ చారి, డి.జె. సాయిలతో పాటు సురేష్ గౌడ్, ఐలయ్య, సంతోష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, కనుకుంట్ల మల్లేష్, అక్కపల్లి అర్జున్, నర్సింగ్ రావు, దయార శ్రీనివాస్, సూర్య నారాయణ రెడ్డి, సాయి చరణ్ గౌడ్, బాల్ నరసింహ, పుట్ట పెంటయ్య, దుర్గా గౌడ్, నీరుడి రాజు, ఎండి. బాబ్జాన్, చింత సత్యనారాయణ, కావలి గణేష్ మరియు యూత్ నాయకులు వరుణ్ ముదిరాజ్, వంశీ, వినోద్, వినయ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# శాకంభరీ నవరాత్రులు పదవ రోజుకు చేరిక -- విశేష అలంకరణ నీలా అమ్మవారూ

**హనుమకొండ జూలై 24(జనసముద్రం)**

వరంగల్‌లోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుగుతున్న శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు శుక్రవారం పదవ రోజుకు చేరుకున్నాయి. దశమీ తిథి సందర్భంగా అమ్మవారిని నీలా దేవి స్వరూపంలో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీత తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు మాట్లాడుతూ, జ్యోతిష్యశాస్త్రం ప్రకారం దశమీ తిథికి యముడు అధిదేవత అని, దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి ఈ రోజున నీలా అమ్మవారిని ఆరాధిస్తారని తెలిపారు. నీలా దేవి యముని సంహారశక్తిగా భావించబడుతుందని, ఆమెను భక్తిశ్రద్ధలతో ఆరాధించిన వారికి దీర్ఘాయుష్షు, ఇహపర సౌఖ్యాలు లభిస్తాయని వివరించారు. అలాగే షోడశీ క్రమంలో ఈ రోజుకు అధిదేవత నిత్యా దేవి అని,



భక్తులకు శాశ్వత ఆనందాన్ని ప్రసాదిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జైశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ సత్యనారాయణరావు కుటుంబ



సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి ఘన స్వాగతం పలికి, పూజల అనంతరం మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మాడవీధులు, రాజగోపురం నిర్మాణ పనుల ప్రణాళికలను అధికారి అజిత్ రెడ్డి, ఈ.ఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్, దేవాలయ సిబ్బంది హరినాథ్, కృష్ణ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం లో కేటీఆర్ జన్మదిన వేడుకలు.

**•భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్ల పంపిణీ చేసిన బి.ఆర్.ఎస్ నేతలు రావులపల్లి, మానే మరియు భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు**






**జనసముద్రం న్యూస్ జూలై 24 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదిన సందర్భంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ జన్మదినాన్ని ప్రజాసేవా దినోత్సవంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, బిఆర్ఎస్ డివిజన్ నాయకుడు మానె రామకృష్ణతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 697 భూమిపై సమగ్ర విచారణ చేపట్టాలి: ఎమ్మార్పీఎస్

**ఎల్కతుర్తి, జూలై 24(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా

ఎల్కతుర్తి గ్రామ శివారు ఇందిరానగర్‌లోని సర్వే నంబర్ 697 భూమిపై వెంటనే సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ అంబాల రాజ్‌కుమార్‌తో పాటు గ్రామస్తులు పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదులు చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు స్పందించలేదని ఆరోపించారు. సర్వే నంబర్ 697లోని భూమి ప్రభుత్వ భూమా లేదా పట్టా భూమా అనే విషయాన్ని గ్రామ ప్రజల సమక్షంలో బహిరంగంగా వెల్లడించాలని కోరారు. అధికారుల ఆలస్యం కారణంగా కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి భూమిని దశలవారీగా విక్రయిస్తున్నారని, అధికారులు స్పందించేలోపే మొత్తం భూమి అమ్ముడుపోయే పరిస్థితి నెలకొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సర్వే నంబర్‌కు




సంబంధించి భార్యాభర్తల పేర్లపై 1.15 గుంటలు, 0.12 గుంటలు, 1.13 గుంటల మేర పట్టాలు నమోదు చేసుకున్నారని, అలాగే వారు ఎస్సీ వర్గానికి చెందిన వారు కాకపోయినా కుల ధ్రువీకరణలో ఎస్సీగా నమోదు చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. భూమి యాజమాన్యం, పట్టాల నమోదు, కుల ధ్రువీకరణకు సంబంధించిన అన్ని అంశాలపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వివాదాస్పద భూమిని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలుగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గొల్లమందల చరణ్ మాదిగ, మండల సీనియర్ నాయకుడు బొంకూరి సదానందం మాదిగ, సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల కొమురయ్య మాదిగ, మైస పవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24, 2026:





సూక్ష్మ ఆహార తయారీ రంగంలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువ పారిశ్రామికవేత్తలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార తయారీ సంస్థల ఫార్మలైజేషన్ పథకం కింద పెండింగ్‌లో ఉన్న బ్యాంకు దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఎంఎఫ్‌ఎంఈ సింగిల్ విండో డ్రైవ్ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి అవకాశాలను విస్తృతంగా పెంపొందించడంలో పిఎంఎఫ్‌ఎంఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులకు విలువను జోడించి, నాణ్యమైన ఆహార ఉత్పత్తులుగా మార్కెట్ లోకి తీసుకురావడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం సిద్ధం చేసిన ప్రతి పిఎంఎఫ్‌ఎంఈ దరఖాస్తుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను సంబంధిత బ్యాంకులకు పూర్తి స్థాయిలో సమర్పించి, ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా పరిశీలన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకు మేనేజర్లు ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, రుణాలు సకాలంలో మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పథకం క్రింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రుణాలు అందించి, యూనిట్ల స్థాపన ప్రక్రియను వేగవంతం చేయాలని, బ్యాంకులు, సెర్ప్, పరిశ్రమల శాఖ, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని, లబ్ధిదారులకు ఎదురయ్యే ప్రతి సమస్యను సింగిల్ విండో విధానంలో పరిష్కరించి, పథకం అమలులో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఆహార ప్రాసెసింగ్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, స్థానికంగా లభించే వ్యవసాయ ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, గ్రామీణ యువతకు ఉపాధి, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి అర్హుడైన లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు. అనంతరం బ్యాంకుల వారీగా జిల్లా స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి డి.అంజయ్య, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా సమన్వయ అధికారులు, శాఖల మేనేజర్లు, సెర్ప్ ఎ పి ఎం లు, సి సి లు, మెప్మా సిబ్బంది, పిఎంఎఫ్‌ఎంఈ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఎం.జె.పి. బాలికల పాఠశాల విద్యార్థినులు క్షేమం,

•ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త సేరు శ్రీధర్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24, 2026:

మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో గల మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరిన విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ జరిగినట్లు ఎలాంటి నిర్ధారణ కాలేదని, కేవలం అజీర్తి కారణంగా వాంతులు, కడుపునొప్పి వంటి స్వల్ప ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త సేరు శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులకు పాఠశాలలోనే ప్రథమ చికిత్స అందించినప్పటికీ, వారి ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్త చర్యగా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో నిర్వహించిన అన్ని వైద్య పరీక్షల ఫలితాలు సాధారణంగానే వచ్చాయని, ఫుడ్ పాయిజన్‌కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు గుర్తించలేదని వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉండటంతో ఆసుపత్రి వైద్యులు విద్యార్థినులను 12 నుంచి 14 గంటలలోనే డిశ్చార్జ్ చేసి పాఠశాలకు పంపించారని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థినులందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని, అనంతరం వారిని సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఆదేశాల మేరకు ఈ నెల 23వ తేది ఉదయం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినులందరికీ సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వాసురామ్ పాఠశాలను సందర్శించి కిచెన్, ఆహార నిల్వ గదులు, పారిశుద్ధ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి, ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారని తెలిపారు. ఆహార నమూనాల పరీక్షలలో ఏవైనా లోపాలు గుర్తించబడితే సంబంధిత సిబ్బందిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన సమగ్ర నివేదికను సంబంధిత జిల్లా అధికారులు, సొసైటీ ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని, తదుపరి ఆదేశాల మేరకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు త్వరగా అందించాలి,





•రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ ,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24, 2026:

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ శాఖల అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలలు గురుకులాలలో 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్య అభ్యసించే విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 25వ తేదీలోగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల కొలతలు, మాస్టర్ టైలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలకు దుస్తులు కుట్టేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహించాలని, కందులు, పెసర్లు, కూరగాయల పంటలు సాగును రైతులకు సూచించాలని తెలిపారు. సిజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎల్ నినో ప్రభావం, లోటు వర్షపాతంపై రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలు సాగు చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో పాల్గోనని గాడ్గేలు మీరు గాంధేయ వాదులు కాదు

•ప్రజాస్వామ్యాన్ని పౌర సమాజాన్ని కాపాడడానికి ప్రతిపక్ష నాయకునిగా కాంగ్రెస్ పార్టీ పక్షానా రాహుల్ గాంధీ ప్రధాని ఇంటి ముందు ధర్నా చేయడం తప్పేమీ కాదు,

•కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి రాష్ట్ర ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇంటిని ముట్టడించాలని పిలుపునివ్వడం సిగ్గుండాలే

•12 సంవత్సరాల బిజెపి ప్రభుత్వంలో 152 సార్లు పేపర్ లీక్

•నీట్ పరీక్ష లీకుకు నైతిక బాధ్యత వహించి దర్మేంద్ర తన మంత్రి పదవికి రాజీనామా చేయాలి

•సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే



మహేందర్ రెడ్డి,

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 24

భారత దేశ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో పాల్గోనని గాడ్గేలు మీరు గాంధేయ వాదులు కాదని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామంలో పిట్ల వంశీ అనే యువకుడు ఆత్మ హత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు, వారి తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు, ఈ దేశంలో పెద్ద ఎత్తున జరుగుతున్న నిరసనలకు చదువుకున్న యువకుడువంశీ చలించిపోయి తన చావుకు మోడీ కారణమని ఆత్మహాత్య చేసుకున్నాడంటే మనం అర్థం చేసుకోవాలన్నారు దీన్ని కొంతమంది రాజకీయ రంగు పులమడానికి ఎదురుదాడి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు, భారతదేశ చరిత్రలో ఏక్కడ లేని విదంగా 12 సంవత్సరాల బిజెపి ప్రభుత్వం లో 152 సార్లు పేపర్ లీక్ అయిందన్నారు, భారత పౌర సమాజం విద్యార్థులు వారి తల్లిదండ్రులు లక్షలాది మంది మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని దానికి నైతిక భాధ్యత వహించి రాజీనామా చేయాలన్నారు, భారత ప్రధాని మోడీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నవ్విపోదురు గాక నాకేమీ సిగ్గు అన్న చందంగా, వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు, దేశ చరిత్ర లో ఏక్కడ లేని విదంగా విద్యార్థులపైన పైశాచికంగా పోలీసులతో లాఠీచార్జి చేయించిన సంఘటన మన మందరం చూశామని ప్రజాస్వామ్యాన్ని పౌర సమాజాన్ని కాపాడడానికి ప్రతిపక్ష నాయకునిగా కాంగ్రెస్ పార్టీ పక్షానా రాహుల్ గాంధీ ప్రధాని ఇంటి ముందు ధర్నా చేయడం తప్పేమీ కాదన్నారు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఎంపి గా ఉండి రాష్ట్ర ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇంటిని ముట్టడించాలని పిలుపునివ్వడం సిగ్గుండాలే అనిఅన్నారు,భారత సమాజం బిజెపి ప్రభుత్వానికి త్వరలో బుద్ధి చెబుతుందన్నారు, ఇకనైనా ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు, పిట్ల వంశీకుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామన్నారు, వారి తల్లిదండ్రులను ఆయన ఓదార్చారు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మాజీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి షేక్ గౌస్, సర్పంచులు బాపురెడ్డి సిరం నాగరాజు యాదవ్ జజ్జరి దేవేందర్ మేతే మధుసుదన్ రెడ్డి వంగ గిరిధర్ రెడ్డి, బండారి బాల్రెడ్డి మేండే శ్రీనివాస్ యాదవ్ మాదాసు బాబు మల్లారెడ్డి దేవయ్య దండు శ్రీనివాస్ ముదిరాజ్ రవి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు సింగరేణి ఓపెన్ కాస్ట్‌ను సందర్శించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,

•స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, వైరా ఎమ్మెల్యే శ్రీ రాందాసు నాయక్



జనసముద్రంన్యూ స్ జూలై 24 బ్యూరో చీఫ్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

ఈరోజు పినపాక నియోజకవర్గం, మణుగూరు మండలంలో సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాంతంలో పర్యటించిన తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు, గౌరవ భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు, వైరా ఎమ్మెల్యే శ్రీ రాందాసు నాయక్ కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సింగరేణి అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 24, 2026:





ప్రభుత్వ ఆదేశం ప్రకారం మంచిర్యాల జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు.

అంతకుముందు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పరిష్కారం సంబంధిత అంశాలను పరిశీలించారు. భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనమా దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జిల్లాలో దాదాపు 90 శాతం పూర్తి అయిందని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల వద్ద ఉన్న ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో సేకరించి బూత్ స్థాయి అధికారులు యాప్ లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మండలంలోని చిన్న వెంకటాపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు పట్టికలో ఒక ఉపాధ్యాయుడు గైర్హాజరు అయినట్లుగా గమనించి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని, సెలవు పత్రం లేని పక్షంలో షోకాజ్ నోటీసు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సర్పంచ్, అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ రథం ఫ్రీజర్ బాక్స్ అందజేత



జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, జూలై 24, మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో ఎమ్మెస్ ఎన్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎస్ఆర్ నిధులతో చందంపేట గ్రామానికి ఉచితంగా వైకుంఠ రథం ఫ్రీజర్ బాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు, హెచ్ఆర్ శరత్ వెంకట్, మాట్లాడుతూ రానున్న రోజులలో సిఎస్ఆర్ నిధులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచడానికి తమ కంపెనీ యాజమాన్యం సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ నర్సింలు, గ్రామ కార్యదర్శి సంతోష్, పాలకవర్గం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ నందు మెగా పేరెంట్స్ -- టీచర్స్ 4.0 ఆత్మీయ సమావేశం

**•ముఖ్య అతిథిలుగా యనమల మదన్మోహన్, ఎస్ ఐ శోభా**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 24**

లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి వద్ద ఉన్న మోడల్ స్కూల్ నందు శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ కు ఎస్ఐ శోభకు .. పిల్లలు పూల గుచ్ఛం ఇస్తూ పూలు చల్లుతూ పిల్లల కేరింతలతో ఘనంగా స్వాగతం పలికారుకార్యక్రమం ప్రారంభోత్సవంలో
జ్యోతి ప్రజ్వలన యనమల మదన్మోహన్ చేతుల మీదుగా మెగా పీటీమ్ 4.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు

మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ ఈ స్కూలు 2013 వ సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి మండలంలోని పల్లెల నుంచి విద్యార్థులను వారి తల్లిదండ్రులుమా పై నమ్మకంతో మా పాఠశాలకు పంపించిన తల్లిదండ్రులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ మా స్కూల్ నందు ప్రతి సంవత్సరం 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత శాతం నమోదు అవుతుందని అందుకు సహకరించిన ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు అన్నమయ్య జిల్లాలోనే మొత్తం 18 ఆదర్శ పాఠశాలలు ఉంటే వాటిలో మొదటి స్థానాన్ని మా పాఠశాల వచ్చిందని చెప్పడానికి గర్వంగా ఉందని పేర్కొన్నాడు ఎస్ఐ శోభ మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు ఎటువంటి కారణం చేత చదువు ను అశ్రద్ధ చేయవద్దని పేర్కొన్నారు స్కూల్ గోడల పైన ఉన్నటువంటి ఎంతోమంది మహానుభావుల చరిత్రలను మీ ఉపాధ్యాయులు మీకు తెలియజేసి ఉంటారు వారిని ఆదర్శంగా తీసుకోని మీరందరూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆశిస్తున్నాను అని తెలిపారు నేనుకూడా ప్రభుత్వ స్కూల్ నందు చదువుకునే ఈ స్థానంలో ఉన్నానని ఆమె తెలియజేశారు




మండల తెలుగుదేశం అధ్యక్షుడుయనమల మదన్మోహన్ మాట్లాడుతూ. గత రెండు రోజుల్లో తల్లిదండ్రులకు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద ప్రతి ఒక్కరికి 13 వేల రూపాయలు చొప్పున ప్రభుత్వం వేసిన దాన్ని తెలిపారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి ఒక్క పాఠశాలను ఎంతగా అభివృద్ధి చిందిస్తున్నాడో మనం కల్లారా చూస్తున్నామని పేర్కొన్నాడు ... గత మెగా పీటీమ్ 3.0 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ స్కూలుకు వచ్చిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి విద్యార్థులు పడుతున్న కష్టాలను చూసి... చలించిపోయిన ఆయన ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు..వెంటనే స్పందించి, వచ్చే మెగా పీటీమ్ 4.0 కార్యక్రమానికి విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఉద్దేశంతో హామీ ఇచ్చి... విద్యార్థులు క్రింద కూర్చోవడానికి గ్రౌండ్ ఫ్లోరింగ్ సిమెంట్ వర్క్ మరియు ప్యూరిఫైడ్ వాటర్ మరియు సిమెంట్ రోడ్డు వేపిస్తానని చెప్పి పూర్తి చేయించిన ఘనత మండిపల్లి సోదరులకే దక్కుతుందని యనమల మదన్మోహన్ పేర్కొన్నారు
ఇంతే కాకుండా మున్ముందు కూడా మోడల్ స్కూల్ ను మండిపల్లి సోదరుల ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని మదన్ పేర్కొన్నాడు
వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు కూడా బాగా చదివి లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ కు మంచి పేరు తెచ్చి ,తద్వారా ఉన్నత చదువులు చదివి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా,మంచి ఉద్యోగాలు సంపాదించి,ఉన్నత స్థాయిలో ఉండి, ప్రజలకు మంచి చేసి,మీ తల్లిదండ్రుల హృదయాలను గెలుచుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని యనమల మధుమోహన్ పేర్కొన్నారులి మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి



మాట్లాడుతూ 2013 ఈ స్కూల్ మారుమూల ప్రాంతాలలో పిల్లలు వస్తారని సందేహం ఉండేదని కానీ ఇప్పుడు చూస్తుంటే ప్రతి సంవత్సరం వందల మంది చదువుకుంటుంటే గర్వంగా ఉందని తెలిపారు అప్పట్లో స్కూల్ కు స్థలం కేటాయించి చిన్న విత్తనాన్ని నాటామని ఆ విత్తనం ఇప్పుడు వట్టవృక్షమై ఇంత మందికి నీడని ఇస్తుంటే నిజంగా చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నాడు
స్కూల్ చైర్మన్ యనమల మనీ మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి యనమల మదన్మోహన్ నిధులు కేటాయించి నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు అలాగే పిల్లల తల్లిదండ్రులు కానీ పిల్లల కానీ ఎటువంటి సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఎస్సై శోభ ,జడ్పిటిసి అంబా బత్తిన రెడ్డయ్య , మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ ,గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్, మండల ఉపాధ్యక్షులు చెల్లు శ్రీనివాస్ యాదవ్,స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ, వైస్ చైర్మన్ చలపతి,హాస్పిటల్ కమిటీ సభ్యులు కొండూరు వెంకటరామరాజు, భాస్కర్ రెడ్డి, బాలే పెద్ద రెడ్డి యాదవ్, దండే శ్రీనివాసులు, టీచర్ రామచంద్ర, కావలి ఆంజనేయులు, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి రమ్య రాయల్, టిడిపి నాయకులు ప్రతాప్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, గ్రామ అధ్యక్షుడు సహదేవ, మురికినాటి వెంకటరమణ, వెంకటేశు, ధర్మారెడ్డి, కట్టమీద ఆంజనేయులు, మల్లి, వట్టికాళ్ల రమణ వీరాంజి వేణు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# మొండిగౌరెల్లి రైతుల నిరాహార దీక్షకు ఏమ్ఆర్పిఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహా సంఘీభావం

**యాచారం జూలై (24) జనసముద్రం రంగారెడ్డి జిల్లా**

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మొండిగౌరెల్లి గ్రామంలో ప్రతిపాదిత పారిశ్రామిక పార్కు కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మూడవ రోజు నిరాహార దీక్ష కొనసాగింది.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ, పారిశ్రామిక పార్కు కోసం సర్వే నెంబర్లు 19, 68, 127లలో మొత్తం 677.29 ఎకరాల భూమిని అధికారులు సర్వే చేశారని, అయితే ఆ సర్వేలో అనేక లోపాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. రైతుల అభిప్రాయాలను పట్టించుకోకుండా, వారి హక్కులను కాలరాస్తూ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.
నిరాహార దీక్షలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రైతుల జీవనాధారమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పాత ధరల ఆధారంగా పరిహారం నిర్ణయించడం రైతులకు తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.
అలాగే రైతుల పేర్లపై ఉన్న పట్టా భూములు ఎంత, వారు



సంవత్సరాలుగా సాగు చేస్తున్న కబ్జా భూములు ఎంత అనే విషయాలను అధికారులు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. కబ్జాలో ఉన్న భూములకు కూడా తగిన పరిహారం చెల్లించేలా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని, భూ సేకరణలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఏడీ సర్వేయర్ ఆధ్వర్యంలో రీ-సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.
ఈ నిరాహార దీక్షకు కంద పెద్ద నర్సింహా సంఘీభావం ప్రకటించారు. రైతుల హక్కులను పరిరక్షించాలని, భూ సేకరణలో పూర్తి పారదర్శకత పాటించాలని ప్రభుత్వాన్ని



కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు వారి పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం.. దామెరలో వడ్డెర సంఘం నూతన కమిటీ

**ఎల్కతుర్తి, జూలై 24 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో వడ్డెర సంఘం నూతన గ్రామ కమిటీని శుక్రవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శివరాత్రి రాజమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆలకుంట సంధ్య, జిల్లా అధ్యక్షుడు వల్లెపు సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వల్లెపు సుధాకర్, జిల్లా కోశాధికారి వల్లెపు సాంబరాజు, హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు బొంత రమేష్, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు గొల్లెన ఎల్లయ్య, మండల నాయకులు ఓరుసు కుమారస్వామి, ఆలకుంట సమ్మయ్య, అల్లేపు ప్రశాంత్,



అల్లేపు రాజు తదితరులు హాజరై నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీలో గ్రామ అధ్యక్షుడిగా అల్లేపు తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా అల్లేపు రవి, ఉపాధ్యక్షుడిగా ఆలకుంట రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా అల్లేపు రవి, కార్యదర్శిగా గుర్రం సతీష్, కోశాధికారిగా అల్లేపు అశోక్, సహాయ కార్యదర్శులుగా ఆలకుంట లక్ష్మణ్, ఆలకుంట రాజకుమారయ్య, ఆలకుంట బాలు, యువజన అధ్యక్షుడిగా పల్లపు హరీష్, యువజన నాయకులుగా అల్లేపు శ్రీకాంత్, అల్లేపు వంశీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాయకులు నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, గ్రామంలో వడ్డెర సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సంక్షేమం, అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, వడ్డెర సామాజిక వర్గ హక్కుల సాధనకు నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.

# మద్దిరేవులలో ఓటర్ల జాబితా ప్రక్రియను పరిశీలించిన సచివాలయం సిబ్బంది.

**లక్కిరెడ్డిపల్లి : జనసముద్రఓ న్యూస్ జూలై 24:**

మండలశీలోని మద్దిరేవుల ఈడిగపల్లెలో ఈరోజు (ఎస్ ఐ ఆర్)లో ఓటర్ జాబితా ప్రక్రియలో భాగంగా సచివాలయ సిబ్బంది వచ్చి పరిశీలించారు. గ్రామంలో వృద్ధులు, అనారోగ్యంతో ఎంతమంది మరణించారు వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు .ఈరోజుతో గడువు ముగియడంతో గ్రామంలో పలుచోట్ల ఆయా పోలింగ్ బూతుల వద్ద



గతంలో ఓటర్లు ఎంతమందికీ ఓటు హక్కు ఉంది వారి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆధార్ తో ఓటు అనుసంధానం చేయడం జరుగుతోందని ప్రతి ఒక్కరికీ ఒకచోటనే ఓటుహక్కు కలిగి ఉండాలని వారికి వివరించారు . (సర్) ప్రక్రియ చివరి అంకంలో ఉన్నందున అందులో లోటుపాటులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు.డబుల్ ఎంట్రీ ఓట్లు, కొత్త ఓటర్లను చేర్చడం, వివాహమైన వారు 2002లో ఓటర్ లిస్టులో పేరు లేని వారు ఇంటిపేరు మార్పు వివరాలను మరో సారి అడిగి తెలుసుకున్నారు. ఓటుహక్కుకు ప్రస్తుతం సరైన ఆధారాలు అందించని ఓటర్లకు నోటీసులు వారి వారి ఇండ్లకు వస్తాయని నోటీసులు తీసుకున్న వారు సరైన ఆధారాలతో మాకు తరువాత సమర్పించాలని సిబ్బంది ప్రజలను కోరారు. . ఈ సందర్భంగా సర్వే ప్రక్రియలో భాగంగా ఈడిగపల్లి, హరిజనవాడ ప్రాంతంలో బి ఎల్ ఓ జొన్న సంత్ రాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు సిబ్బంది, మాజీ సర్పంచ్ చంద్రమ్మ తదితర గ్రామస్థాయి ప్రజలు పాల్గొన్నారు.

# తహసీల్దార్ శ్రీనివాసులు.బలవన్మరణం



**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 24**

అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ పీజీర్ స్ విభాగంలో తహసీల్దారుగా పనిచేస్తున్న శ్రీనివాసులు గురువారం సాయంత్రం రైలు కింద పడి బలవన్మరణం పొందారు.
రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. తమిళనాడులోని కాట్పాడి నుంచి చిత్తూరు వైపు వెళ్తున్న మెము ఎక్స్‌ప్రెస్ సిద్ధంపల్లె వద్దకు చేరుకుంటుండగా ఆయన రైలు ముందుకు వచ్చి బలవన్మరణానికి పాల్పడ్డారు. 2024 ఎన్నికల సమయంలో రామాపురం తహసీల్దారుగా పనిచేసిన శ్రీనివాసులు, ఆ తర్వాత లక్కిరెడ్డిపల్లికి బదిలీ అయ్యారు. గతంలో వచ్చిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, ఆయనను కలెక్టరేటు బదిలీ చేశారు. ఇటీవలే ఆయనపై జరిగిన శాఖాపరమైన విచారణ నివేదిక సిసిఎల్ఎ (జజూూ)కి సమర్పించినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో ఆయన మెడికల్ లీవ్ లో ఉన్నారు. ఆయన భార్య సదుం మండల ఎంపీడీవోగా పనిచేస్తుండగా, ఆమె కూడా ప్రస్తుతం మెడికల్ లీవ్ లో ఉన్నారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆయన కుమార్తె ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళారు. కోడుకు 10 వ తరగతి చదువుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రోడ్డు ప్రమాదంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ మృతి.

**జనసముద్రం న్యూస్ జూలై 24 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



భద్రాచలం రామాలయంలో పనిచేస్తున్న టెంపుల్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి కొద్దిసేపటి క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ద్విచక్ర వాహనాన్ని ఒకవాహనం ఢీకొట్టడంతో రామిరెడ్డిని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిసింది.

# మెడికల్ షాప్ ను ప్రారంభించిన ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**





ఆమనగల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ ను శుక్రవారం ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మద్దూరి శ్రీనివాసులు పాపిశెట్టి రాముని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శాంతినగర్ కాలనీలో ఇంటి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ తో పాపిశెట్టి రాము చేయుతనందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగిళ్ల జగన్. ఉప్పుల రాములు. పూసల సత్యం. మద్దూరి రమేష్. నాగిళ్ల యాదయ్య. నాగిళ్ళ అమర్. ఖాదర్. రామన్న మిత్రమండలి నాయకులు శ్రీను నాయక్. భుజంగం తదితరులు పాల్గోన్నారు

# కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సేవలు భేష్

**గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు**

**-- మెడికల్ ఆఫీసర్ డా. హుమేరా హుస్సేన్ ఆధ్వర్యంలో మెరుగైన చికిత్స**

**కందుకూర్ న్యూస్ (జూలై 24) జనసముద్రం**

కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయి. మెడికల్ ఆఫీసర్ డా. హుమేరా హుస్సేన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, రక్తపోటు పరీక్షలు, ఆరోగ్య సలహాలు, అవసరమైన మందుల పంపిణీతో పాటు క్రమం తప్పకుండా ప్రసూతి ముందు సంరక్షణ (యాచీజ) సేవలు అందిస్తున్నారు.




ఆసుపత్రికి వచ్చే ప్రతి గర్భిణీ ఆరోగ్య పరిస్థితిని శ్రద్ధగా పరిశీలిస్తూ, తల్లి-బిడ్డ ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు.
కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, వైద్యులు మరియు సిబ్బందిని అభినందిస్తున్నారు.

# మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అధ్యక్షతన కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు..

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**

ఈ రోజు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు



తనయుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి వర్యులు మేడ్చల్ ఎమ్మెల్యే చమకూర మల్లారెడ్డీ గారి అధ్యక్షతన కేక్ కట్చేసి గులాబీ దళంతో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డీ,రెడ్డబోయిన మహేష్, రాగుల గణేష్, బాలరాజ్,తటాకం భాను శర్మ, బెస్త వెంకటేష్ మరియు నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య హక్కుల అణచివేతకు నైతిక బాధ్యత వహించి ప్రధాని మోడీ రాజీనామా చెయ్యాలి..

**●ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్.**

**దామరచర్ల మండలం.జులై 24.(జనసముద్రం న్యూస్):**



ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీక్ కుంభకోణం విద్యార్థులపై జరిగిన పోలీసు దమనకాండ ప్రజాస్వామ్య హక్కుల అణచివేతకు నిరసనగా మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు,ఇట్టి సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యా వ్యవస్థను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు,లక్షలాది మంది విద్యార్థులు ఎన్నో సంవత్సరాల పాటు కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటే నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ ద్వారా వారి శ్రమ,ఆశల భవిష్యత్తుతో చెలగాటమాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు,దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ కుంభకోణం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి పరీక్షల నిర్వహణలో నెలకొన్న అవినీతికి నిదర్శనమని అన్నారు,నీట్ పేపర్ లీక్‌కు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు,విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం ఈ కుంభకోణంపై సమాధానం చెప్పకుండా బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు,దేశంలో వరుసగా పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అవుతున్నప్పటికీ వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు,నీట్ పేపర్ లీక్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో నిర్వహించిన చలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు యువజన సంఘాల నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు,ప్రశ్నాపత్రాలు లీక్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం న్యాయం కోరుతున్న విద్యార్థులపై లాఠీలు ఎక్కుపెట్టడం అత్యంత దుర్మార్గమని ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేయడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు,నిరుద్యోగం విద్యా రంగ సంక్షోభం పెరుగుతున్న ఫీజులు పరీక్షల అక్రమాలపై సమాధానం చెప్పలేని బీజేపీ ప్రభుత్వం పోలీసు దమనకాండతో యువత గొంతును నొక్కివేయాలని చూస్తోందని విద్యార్థులు ఉద్యోగాలు పారదర్శక పరీక్షా వ్యవస్థ విద్యా హక్కుల కోసం పోరాడుతుంటే వారిని శత్రువుల్లా చూడటం ఏమిటని నీట్ పేపర్ లీక్ పోటీ పరీక్షల అక్రమాలు విద్యా వ్యవస్థలో నెలకొన్న అవ్యవస్థ కారణంగా తీవ్ర మానసిక వేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు,బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు,అదేవిధంగా ప్రజల సమస్యలపై శాంతియుతంగా ఉద్యమిస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌పై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ ఆయనను వెంటనే విడుదల చేయాలని ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని అణచివేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతూ యువత భవిష్యత్తును చీకటిలోకి నెడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను దేశ ప్రజలు తిప్పికొట్టాలని నీట్ పేపర్ లీక్ కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి విద్యార్థులపై లాఠీచార్జీకి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సోనమ్ వాంగ్‌చుక్‌ను వెంటనే విడుదల చేసి బాధిత విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి,గణేష్,చరణ్,వాసు,లోకేష్,యశ్వంత్,బంగారు,నవదీప్,చంటి,రాము,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థినీ ఉన్నతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ





**తూర్పుగోదావరి / సీతానగరం/ జూలై 24/ జనసముద్రం న్యూస్ :**

ప్రతి విద్యార్థిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు. సీతానగరం మండలం వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ నందు నిర్వహించిన 'మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల మార్గదర్శకత్వంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి చదువు కోసం ప్రభుత్వం ఏడాదికి సగటున 83 వేల రూపాయలు ఖర్చు చేస్తోందని ఆయన వివరించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లు, 'తల్లికి వందనం' ద్వారా 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రగతి నివేదికలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్,ఎంఈఓ స్వామి నాయక్, ఎంపీడీవో ఎం భారతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ వి వి సత్యనారాయణ, రాపాక వెంకటలక్ష్మి, మట్ట వేంకటేశ్వరావు, కరుటూరి విశ్వనాథం, పెందుర్తి రాజా, కుటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే డాక్యుమెంటేషన్

**●ప్రభుత్వ ఆదేశాలతో పూర్తిస్థాయి రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం**

**●ఇంచార్జ్ సబ్ రిజిస్టార్ శ్రీనివాస్ వివరణ**

**మొగల్తూరు, జూలై 24 జనసముద్రం**



డాక్యుమెంటేషన్ రైటర్ల పెన్‌డౌన్ నిరసన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే పూర్తిస్థాయి డాక్యుమెంటేషన్ తయారీతో పాటు రిజిస్ట్రేషన్ సేవలను ప్రారంభించినట్లు ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, ఆస్తుల క్రయవిక్రయాలు, దానపత్రాలు, ఇతర రిజిస్ట్రేషన్ సంబంధిత పత్రాల డాక్యుమెంటేషన్ కార్యాలయంలోనే సిద్ధం చేసి స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. డాక్యుమెంటేషన్ రైటర్ల నిరసన వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ పనుల కోసం వచ్చే ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనలు చెందకుండా నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ సేవలు వినియోగించుకోవాలనుకనే వినియోగదారులు సంబంధిత అడంగల్, 1బి, లింక్ డాక్యుమెంట్ ఆధార్ కార్డ్ మొదలగు పత్రాలు వెంట తీసుకురావాలని కోరారు. దీని ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లకు తావు ఉండదని వినియోగదారులకు ఖర్చు తగ్గడమే కాకుండా పని సులభతరం అవుతుందని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ కోరారు.

# ఒంటిమిట్ట జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా మెగా పేరెంట్--టీచర్ సమావేశం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 24:**





ఒంటిమిట్ట జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ (పేటీఎం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సుజాత, ఎస్సై శ్రీనివాసులు, వైద్యురాలు డాక్టర్ భావన, ఎంఈఓ వీరశేఖర్, బ్రహ్మయ్య, హెడ్మాస్టర్ రవీంద్రతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పాఠశాలతో నిరంతరం అనుసంధానంగా ఉండాలని సూచించారు.ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.ఇక్కడే విద్యాభ్యాసం పూర్తి చేసి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న డీటీ ఆంజనా గౌరీ తన అనుభవాలను పంచుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల నుంచే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.డాక్టర్ భావన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

హెడ్మాస్టర్ రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. పాఠశాలకు గ్రౌండ్ అభివృద్ధి, కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఎంఈఓ వీరశేఖర్ మరియు బ్రహ్మయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ప్రతిరోజూ సమయానికి పాఠశాలకు పంపించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాల బస్సు సదుపాయాన్ని వినియోగించి అదే బస్సులో రాకపోకలు సాగించేలా చూడాలని సూచించారు. పిల్లల భద్రత, చదువు, క్రమశిక్షణ విషయంలో తల్లిదండ్రులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ సందర్భంగా కొత్తపల్లి బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులు పిల్లల విద్య, నైతిక విలువలు, క్రమశిక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం విద్యాభివృద్ధి కి కట్టుబడి ఉందన్నారు. తల్లికివందనం విద్యార్థుల తల్లిదండ్రులు కళ్ళలో ఆనందం వెల్లివిరిసింది ఆని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రవీంద్ర కుమార్, ఉపాధ్యాయులు రామ నిరంజనమ్మ... సిడిపి ప్రత్యూష... ఎమ్మెల్ వెంకట సుబ్బయ్య... షేక్ రౌఫ్ బాష..... సూర్య ప్రకాష్...వెంకట నాయుడు..ఖాజా మొహిద్దిన్...సంధానీ బాషా....అధికారులు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు. పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# నరసాపురం పట్టణంలోకి ప్రవేశించిన రేపిడో సేవలు

**సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

**నరసాపురం జూలై 24 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**





నరసాపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద రాపిడో సేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, రాపిడో సేవల ప్రారంభంతో నరసాపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత సులభంగా, వేగవంతంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అత్యవసర సమయాల్లో, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, సాధారణ ప్రయాణికులకు ఈ సేవలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సురక్షితమైన, నాణ్యమైన, అందుబాటు ధరల్లో రవాణా సేవలను ప్రజలకు అందించడం అభినందనీయమని, ఈ సేవల ద్వారా స్థానిక యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ రాపిడో డ్రైవర్లకు హెల్మెట్లు, టీ-షర్టులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జెండా ఊపి రాపిడో సేవలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం రాపిడో డ్రైవర్లతో కలిసి జనసేన పార్టీ కార్యాలయం నుంచి పంజా సెంటర్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో వైభవంగా ఆత్మీయ సమావేశం (4.0)..

**●ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన చదువులపై ప్రశంసలు.**

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 24 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారకాతిరుమల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మోడల్ ప్రైమ్ పాఠశాల వేదికగా శుక్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (4.0) కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాల కమిటీ చైర్మన్ బొండాడ సాయి స్వప్న అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తెస్తున్న పెను మార్పులపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేపడుతున్న విద్యా సంస్కరణలకు, అలాగే గోపాలపురం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. 'తల్లికి వందనం' పథకం ద్వారా అర్హులైన ప్రతి తల్లి అకౌంట్లోకి పదివేల కోట్ల రూపాయలకు పైగా నిధులు జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ బడులలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పుల ఫలితంగా కొత్తగా లక్ష మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల బాట పట్టారని వెల్లడించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ద్వారకాతిరుమల మండల మాజీ జడ్పిటిసి సభ్యులు మొగతడకల లక్ష్మీ రమణి విద్యార్థుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులకు పలు సూచనలు చేస్తూ, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు మంగతాయారు, ద్వారకాతిరుమల పట్టణ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు, మండల వాణిజ్యసెల్ అధ్యక్షుడు మహంకాళి గంగాధర్ రావు, మండల బీసీ నాయకుడు బొండాడ సత్తిబాబు, మండల బీసీ సెల్ కార్యదర్శి రంగనాయకులు, గ్రామ పార్టీ కార్యదర్శి బొండాడ బలరాం, జనసేన నాయకులు యన్నంశెట్టి తేజ తదితరులు పాల్గొన్నారు.

# 108 వాహనం లో మహిళ ప్రసవం.

**తల్లీ, బిడ్డ సురక్షితం.**

**జన సముద్రం న్యూస్ 24పుల్లల చెరువు,**



పురిటి నొప్పులతో 108 వాహనంలో యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్తుండగా మహిళ ప్రసవించిన సంఘటన శుక్రవారం జరిగింది. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం గుట్లపల్లి గ్రామానికి చెందిన డి. మేరీ పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనం కు సమాచారం అందించారు. పుల్లల చెరువు108 వాహన సిబ్బంది యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమద్యంలో మహిళకు పురిటి నొప్పులు ఎక్కువకావడంతో వాహన సిబ్బంది సుఖ ప్రసవం చేశారు, తల్లి బిడ్డ క్షేమంగా వున్నారు. అనంతరం తల్లి, బిడ్డలను యర్రగొండపాలెం ప్రభుత్వాసుపత్రి లోచేర్చారు.ఈ ఎం టి ఏని బేర. మార్క్, పైలట్ ఎం. సుధాకర్ బాబు లకు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మార్కాపురం జిల్లా మేనేజర్ వెంకటేష్,ఆపరేటివ్ ఎగ్జిక్యూటివ్ రాజేంద్రప్రసాద్ 108 వాహన సిబ్బందిని అభినందించారు..

# రంపఎర్రంపాలెం జడ్పీ హై స్కూల్ లో వైభవంగా మెగా పేరెంట్స్ డే వేడుకలు.

**●విద్యార్థులచే తల్లులకు పులాభిషేకం.**

**గోకవరం. జనసముద్రం న్యూస్ జులై 24:--**



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలలో ఈరోజు నిర్వహించిన మెగా పేరెంట్స్ డే గోకవరం మండలం రంపఎర్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు అబ్బులు కన్వీనర్ గా వ్యవరించాగా తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గంటా శ్రీను అధ్యక్షతన జరిగింది.పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడు పెద్దిరెడ్ల రాజు వ్యాఖ్యాతగా వ్యవహరించి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఉంగరాల రాము, తాజా మాజీ సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, తల్లిదండ్రుల కమిటీ జిల్లా పరిషత్ హై స్కూల్ మొట్టమొదటి చైర్మన్ నందం పాపారావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు సత్యం పెద్దబ్బులు అనే వెంకటేశ్వరరావు, మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయుడు వంగలపూడి వెంకటేశ్వరరావు, మరో విశ్రాంతి ఉపాధ్యాయుడు తోట్టా మల్లేశ్వరరావు, పెనుగొండ సత్యానందం, పప్పు బుజ్జి, షేక్ మగ్దం, అడబాల వెంకటేశ్వరరావు (అబ్బు),జాజుల అవతారం రఫీ,గుల్లింకల నాని ,రామకృష్ణ,స్కూల్ మేట్ ట్రస్ట్ ప్రెసిడెంట్ కాకర విష్ణు, చిక్కం రమేష్ పలువురు గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే లో పాఠశాల ఘనతను వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఉపాధ్యాయుడు పెదరెడ్ల రాజు మాస్టర్ చక్కని తన వాక్చాతుర్యంతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులచే తమతమ తల్లులను పూలతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాల ముద్దు అనే పాటకు నృత్య ప్రదర్శన విద్యార్థులతో చేయించిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులచే వివిధ వేషధారణలు సభ వేదికపై ఉన్న పెద్దలను విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి అనంతరం సహపంతి భోజనాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తే ధ్యేయం...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.24.**




విద్యార్థుల బంగారు భవిష్యత్తే ధ్యేయంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అంగలూరు బాలికోన్నత ప్రభుత్వ పాఠశాల, చంద్రాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కూరాడ, సింగలూరులో ప్రాథమిక పాఠశాల, కౌతవరం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు శుక్రవారం ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. పిల్లలు చదువులలో ఎక్కువగా ర్యాంక్లతో ముందంజలో ఉండాలని ఎంపీడీఓ ఇమ్రాన్ అన్నారు. క్రమశిక్షణతో మెలగాలని ఉపాధ్యాయులు దేవుళ్ళు పాఠశాలే దేవాలయం లాగా అందరు నేర్చుకోవాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని కోరారు. ప్రతి ఒక్క ఆడపిల్లలు కానీ మగపిల్లలు గాని స్నేహాలతో జాగ్రత్త వహించాలన్నారు. అలాగే తల్లి తండ్రులు అందరు పిల్లలపట్ల ఎంతో బాధ్యత వహించాలని పిల్లలకు ఫోనులను అలవాటు చేయరాదన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా బాగా చదువుకుని తల్లి తండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా పాఠశాలకు గ్రామానికి మంచిగా ఉపయోగ పడాలని కోరారు. ఈ ఆత్మీయ సమావేశాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో తీపి జ్ఞాపకాలను పిల్లలతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పంచుకున్నారు. గ్రామ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, బలగం వెంకటరమణ, సుధారాణి, కల్యాణపు నవాబు తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్- టీచర్ మీటింగ్ లో పాల్గొన్న పంగులూరి అంజయ్య







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 24;**
కారంపూడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ స్కూల్ లో జరిగిన మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్ లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యా రంగంలో కీలక మార్పులను తెచ్చారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయాలుగా మారాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని, ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించడమే కాకుండా విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసే మార్గదర్శకులుగా ఉండాలని, పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్య, సౌకర్యాలు,డిజిటల్ విద్య,నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ,ఎమ్మార్వో ,మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మందపాటి సూర్య, పేరుబోయిన సాయి, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# బిఎల్వో సమావేశంలో పాల్గొన్న షేక్ జానీ భాష



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 24;**
సర్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం సచివాలయంలో 58వ బూత్ నందు 1298 ఓట్ల ప్రక్రియ చివరి రోజున పూర్తయిన సందర్భంగా సచివాలయ బి ఎల్ ఓ సమావేశంలో పల్నాడు జిల్లా పార్లమెంటు సెక్రెటరీ షేక్ జానీ భాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు సచివాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# ఏపీఆర్జేసీ నాగార్జునసాగర్‌లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ 4.0 ఘనంగా నిర్వహణ

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 24**
ఏపీఆర్‌జేసీ, నాగార్జునసాగర్‌లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ 4.0 కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, తల్లిదండ్రులుఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్. వీరస్వామి, విజయపురి సౌత్ టీడీపీ నాయకులు బొల్లా చౌదరి, డా. బసివి రెడ్డి, చంద్రశేఖర్, సత్తిబాబు, అప్పలరాజు, పవన్ కుమార్, అలాగే ఏపీఆర్‌జేసీ పూర్వ విద్యార్థి రమేష్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులకు పుస్తకాలు, కార్పెట్లు, బెడ్‌షీట్లు పంపిణీ చేసి విద్యార్థుల సంక్షేమానికి తమ వంతు సహకారాన్ని అందించారు.
ఈ సందర్భంగా తల్లిదండ్రుల కోసం నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు అతిథులు అభినందనలు తెలియజేసి బహుమతులు అందజేశారు.



కార్యక్రమంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివి సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదగాలని సూచించారు.

# చెన్నకేశవ కాలనీ మండల పరిషత్ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశం





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 24;**
మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ లో గల మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాదినేటి శాంతి, ఆలేటి వాసు, స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీరాంపురం తండా లో మల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో డ్రైనేజీ లు క్లీనింగ్





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, జూలై 24;**
మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురం తండా లో టీడీపీ నాయకులు దేశావత్ మల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులు చేయడం జరిగింది. దేశావత్ మల్లయ్య నాయక్ తన సొంత నిధులతో దగ్గర ఉండి కాలువల్లో పేరుకు పోయిన చెత్తాచెదారం ను క్లీన్ చేయించటం జరిగింది. దీంతో గ్రామస్తులు మల్లయ్య నాయక్ ను అభినందించి, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య నాయక్ తోపాటు శివాజీ నాయక్ మరియు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఫోక్సో చట్టం పై అవగాహన కలిగి ఉండాలి- సిఐ వెంకటేశ్వర్లు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 24:**
విద్యార్థులు ఫోక్సో చట్టం పై అవగాహన కలిగి ఉండాలని ఒంటిమిట్ట సిఐ వెంకటేశ్వర్లు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారుఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆహ్వానం మేరకు శుక్రవారం నిర్వహించిన "ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పిటిఎం-4.0)" కార్యక్రమానికి ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి సీఐ సైబర్ నేరాలు మరియు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీలు,బ్యాంకువివరాలనుఎవరికీవెల్లడించరాదని, సోషల్‌మీడియానుబాధ్యతాయుతంగావినియోగించాలని సూచించారు.
అదేవిధంగా పోక్సో చట్టం గురించి వివరిస్తూ,




పిల్లలపై జరిగే లైంగిక వేధింపులు, అసభ్య ప్రవర్తన, ఆన్‌లైన్ వేధింపులు వంటి చర్యలు చట్టరీత్యా తీవ్రమైన నేరాలని తెలిపారు.
ఇటువంటిసంఘటనలుఎదురైనప్పుడుభయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని, పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, చెడు స్నేహాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల ఆన్‌లైన్



కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఐ సమాధానాలు ఇచ్చి, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 సైబర్ హెల్ప్‌లైన్ మరియు అత్యవసర పరిస్థితుల్లోసమీపపోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మేరీ , ఉపాధ్యాయులు, సీఐ రైటర్ కె. శంకర్, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల విజయపురిసౌత్ లో ఘనంగా మెగా పేరెంట్స్‌టీచర్స్ మీటింగ్ 4.0 నిర్వహణ

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి , జులై 24**
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, విజయపురి సౌత్ లో శుక్రవారం నాడు మెగా పేరెంట్స్‌టీచర్స్ మీటింగ్ 4.0 ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించబడింది.
ప్రధానోత్సవానందంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, రాజకీయ మరియు సామాజిక ప్రముఖులు పాల్గొన్నారు.
సదస్సు ప్రారంభంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి పాఠశాల సంక్షిప్త నివేదనం చదివి వినిపించారు. ప్రస్తుత పాఠశాల కార్యకలాపాలు, విద్యార్థుల విద్యా ప్రగతి, వసతుల విశ్లేషణలపై వివరంగా సమాచారాన్ని అందించారు. తర్వాత మండల విద్యాశాఖ అధికారి కోటేశ్వరరావు మాట్లాడగా, తల్లిదండ్రులకు విద్యార్థులను



రోజూవారీగా పాఠశాలకు హాజరు చేయించాలని విజ్ఞప్తి చేశారు.
అలాగే వారి పిల్లల విద్యా పురోగతిని ప్రతి రోజు ట్రాక్ చేయడానికి తల్లిదండ్రులు లీప్ యాప్‌ను డౌన్‌లోడ్‌చేసి ఉపయోగించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమం తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు కమ్యూనిటీకి శ్రేష్ఠమైన చర్చ వేదికగా ఉందని మాచర్ల మండల కన్వీనర్, టిడిపి కన్వీనర్ వీరస్వామి పేర్కొన్నారు.
సమావేశంలో బొల్లా చౌదరి, బసివి రెడ్డి, వీరస్వామి, ఎస్ఎంసి చైర్మన్ రామచంద్రనాయక్, మత్స్యకారుల ప్రెసిడెంట్ అప్పలరాజు, టిడిపి నేతలు సత్తిబాబు, నరసింహులు, తోటకూర పరమేశ్వరావు, రమేష్ నాయుడు, బొబ్బిలి చంద్రశేఖర్, పాఠశాల గౌరవ అతిథి హరినాథ్ బాబా లాంటి ప్రముఖులు పాల్గొన్నారు. వేల సంఖ్యలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ సభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా తీర్చిదిద్దారు.
గ్రామ సముదాయ సహకారం, తల్లిదండ్రుల నిరంతర గమనాన్ని ద్వారా పాఠశాల విద్యార్థుల విద్యావేతనంలో మెరుగుదల సాధ్యమవుతుందని శిక్షణకర్తలు, పరిపాలకులు అభిప్రాయపడినారు. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య అంచనాలు, ప్రశ్నలు, సూచనలు కూడా స్వతంత్రంగా పంచుకున్న ఘటనలు సమావేశాన్ని మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాయి.

# మెగా పేరెంటు టీచర్ మీటింగ్ (మెగా పి.టి.ఎం) - 4.0

**- ఈ కార్యక్రమం కొయ్యలగూడెం మండలంలోని ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో విజయవంతంగా జరిగింది, కొయ్యలగూడెం మండల విద్యాశాఖాధికారి, జె.సురేష్ బాబు**

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూలై 24,**
ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఈరోజు కొయ్యలగూడెం మండలంలో నిర్వహించిన మెగా పేరెంటు టీచర్ మీటింగ్ (మెగా పి.టి.ఎం) కు తల్లిదండ్రులు అధికంగా హాజరై విద్యార్థుల విద్యా స్థాయి తెలుసుకోవడానికి అమితమైన ఆసక్తి కనబరిచారని మండల విద్యాశాఖాధికారి జె. సురేష్ బాబు తెలియపరిచారు, మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రులకు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలియపరచడం మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు గురించి చర్చించారు. విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలలో, ఆటల పోటీలలో పొందిన బహుమతులు, పాఠశాలలో ఉన్న లైబ్రరీ పుస్తకములు మరియు ల్యాబ్ పరికరములు, తరల్ మరియు జాదూ పితార కిట్లు, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు, ఆటపరికరములు మరియు విద్యార్థులచే ప్రత్యేకంగా తయారు చేయబడిన ఆకర్షణీయమైన ఆహ్వాన పత్రికలు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించిరి. మెగా పేరెంటు టీచర్ మీటింగ్ (మెగా పి.టి.ఎం) కు మండల పరిషత్







అధ్యక్షులు గంజి మాల రామారావు మరియు జడ్పిటిసి సభ్యులు దాసరి శ్రీలక్ష్మి వివిధ పాఠశాలలలో ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమ నిర్వహణ మరియు ఏర్పాట్ల గురించి ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులను,ఉపాధ్యాయుల ను మరియు విద్యార్థులను అభినందించారు. వివిధ పాఠశాలలలో జరిగిన మెగా పేరెంటు టీచర్ మీటింగ్ (మెగా పి.టి.ఎం) కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పారేపల్లి. రామారావు, జనసేన మండల అధ్యక్షులు తోట. రవి, సందర్శించి తల్లిదండ్రులతో ' తల్లికి వందనం' నగదు జమ గూర్చి చర్చించారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు వివిధ పాఠశాలల్లో జరిగిన మెగా పేరెంటు టీచర్ మీటింగ్ (మెగా పి.టి.ఎం) కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం







తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. అతిథులు అందరికీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరియు శుభ్ దిన్ భోజనం ఏర్పాటు చేశారు. మండల విద్యాశాఖాధికారి-2 సిహెచ్. వెంకటేశ్వరరావు మెగా పేరెంటు టీచర్ మీటింగ్ (మెగా పి.టి.ఎం) కార్యక్రమం పరిశీలకులుగా వ్యవహరించారు, కొయ్యలగూడెం మండల, కన్నాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంటు టీచర్ మీటింగ్ (మెగా పి.టి.ఎం) కార్యక్రమంలో కన్నాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు మేణీ .వీర్రాజు , ఎంపీటీసీ షేక్.బాజీ , చిన్నబాబు , కుమార్ స్వామి , వెంకటేశ్వరరావు , చంద్రం , సూరి,సరికొప్పుల.వినోద్‌కుమార్,ఈడ్పుగంటి.మనోహర్‌చౌదరి , మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

## ఎన్టీఆర్ కాలనీ లో తీరిన కరెంట్ కష్టాలు ..
## నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన నేతలు



**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 24:**
స్థానిక ఎన్టీఆర్ కాలనీ లో కూటమి నేతలు నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను శుక్రవారం ప్రారంభించారు.ఎన్టీఆర్ కాలనీ లో తరచూ విద్యుత్ అంతరాయంతో స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు.నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం తో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో ఎన్టీఆర్ కాలనీ లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.త్వరలో కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణం తో పాటు తాగునీటి సమస్యను తీరుస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ఎరిపల్లివెంకటేశ్వర్లు,ఎన్.బసివిరెడ్డి,బొబ్బిలి చంద్రశేఖర్,మైలపల్లి అప్పలరాజు,షేక్ మస్తాన్,సత్తిబాబు,సిహెచ్ అప్పలరాజు,గంటా ధనుంజయ రావు, రామచంద్ నాయక్, నరసింహులు,పవన్,బాలస్వామి,రమేష్ నాయుడు, రమణ,చిట్టి ,చేపల భూలోక తదితరులు పాల్గొన్నారు.


## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 24**
మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన జలగం రామూర్తి (65) శుక్రవారం ఆకాలంగా మృతి చెందాడు.ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాలతో మాచర్ల మండల క్లస్టర్ ఇన్చార్జి రామిశెట్టి సైదారావు ఆధ్వర్యంలో కూటమి నేతలు రామూర్తి మృతదేహానికి నివాళులు అర్పించారు.అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి గ్రామ యూనిట్ ఇంచార్జ్ కొండా హుస్సేను,,జనసేన గ్రామ అధ్యక్షులు నజూర్, టిడిపి నాయకులు కొండా బ్రహ్మయ్య యాదవ్,వీర్ల నాగరాజు,పగడాల బ్రహ్మయ్య, పగడాల నాగరాజు,తీగల గానయ్య,కోటా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణావతారంలో భక్తులకు
## దర్శనమిచ్చిన జగన్నాథస్వామి.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 24**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన లక్ష్మీపురం 'సంతానగోపాల శ్రీ జగన్నాథస్వామి' ఆలయంలో రథోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజైన శుక్రవారం స్వామి వారు భక్తులకు అత్యంత విశేషమైన ' శ్రీకృష్ణ అలంకరణలో దర్శనమిచ్చి కనువిందు చేశారు.ఈ సందర్భంగా జగన్నాథస్వామి వారు, తన సోదర సోదరీమణులైన బలభద్ర, సుభద్రలతో కలిసి కొలువుదీరి భక్తులకు భక్తానుగ్రహాన్ని ప్రసాదించారు. స్వామి వారి ఈ అద్భుత అవతారాన్ని



దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తజనంతో, గోవింద నామస్మరణతో మార్మోగిపోయింది.

## వైభవంగా శ్రీ కండిగలమ్మ వారి శాకాంబరీ ఉత్సవాలు..
## అమ్మవారికి భక్తుల బోనాల సమర్పణ.



- శ్రీ కండిగలమ్మ అమ్మవారు శాకాంబరి దేవి అలంకారంలో

**జనసముద్రం న్యూస్, ఏలూరు జిల్లా జూలై 24,**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల మండలం గుండుగొలను కుంట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కండిగలమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని శాకాంబరీ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.
ఈ నెల 23 నుంచి 25 వరకు మూడు రోజుల పాటు



ఈ వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా అమ్మవారిని రకరకాల పచ్చని కూరగాయలు మరియు తాజా పండ్లతో అత్యంత మనోహరంగా అలంకరించి, భక్తులకు 'శాకాంబరీ దేవి' రూపంలో దివ్య దర్శనం కల్పిస్తున్నారు.ఉత్సవాలలో భాగంగా స్థానిక గంగానమ్మ ఆలయం నుంచి అమ్మవారికి భక్తులు ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాలను ఆలయ ధర్మకర్త చిలుకూరి ధర్మారావు కనులపండువగా నిర్వహించారు.

## ఎల్-నినోపై రైతులకు అవగాహన సదస్సు




**తూర్పుగోదావరి/సీతానగరం/జూలై 24/జనసముద్రం న్యూస్:**
స్థానిక మండలంలో కాటవరం రైతు సేవా కేంద్రం నందు ఎల్-నినో ప్రభావంపై రైతులకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ ఆర్. శివ రాముడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, నాణ్యమైన విత్తనాలనే వాడాలని సూచించారు. అంతేకాకుండా, పంట నష్టాల నుండి రక్షణ పొందేందుకు ప్రభుత్వం అందిస్తున్న పంటల బీమా పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, సీడ్ యాజమాన్యం మరియు బీమా నమోదు విధానాలపై రైతులకు వివరించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ అంకం శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారిణి ఎం గౌరీదేవి, విఎఎలు మరియు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వరం 'తల్లికి వందనం'..!







- ప్రతి నోట థాంక్యూ సీఎం సార్..!
- కూటమి ప్రభుత్వానికి 'వందనం' అంటూ ప్రతిధ్వని..!
- పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి..!
- రూ.1 కోటి 37 లక్షల నిధులతో నూతన తరగతి గదులు ప్రారంభం..!

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 24**
విద్యకు పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం పేద విద్యార్థుల పాలిట వరం అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల విచ్చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థులు,టీచర్లు, తల్లిదండ్రులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల అవరణలో మన బడి మన భవిష్యత్తు పథకం ద్వారా రూ.1 కోటి 37 లక్షలతో నూతనంగా నిర్మించిన 9 అదనపు తరగతి గదులను ప్రారంభి,మొక్కలు నాటారు. వేదికపై విద్యర్థుల ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. అనంతరం విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ కిట్ లను ఎమ్మెల్యే చేతుల మీదిగా అందజేశారు. తల్లికి వందనం పథకం ద్వారా రెండో విడత నగదు జమ అయిన తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు.థాంక్యూ సీఎం సార్.., థాంక్యూ లోకేష్ సార్ అంటూ ఒక్కసారిగా విద్యార్థులందరూ వెలుగెత్తి కృతజ్ఞతలు తెలపగా పాఠశాల అవరణమంతా ప్రతిధ్వనించింది. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. పల్నాడు ప్రాంతంలో అత్యంత వెనుకబడిన మాచర్ల నియోజకవర్గంలో విద్యా వికాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, రూ.120.98 కోట్లతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిధులు అందజేశారని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తల్లిదండ్రులకు పిల్లల చదువులు భారం కాకూడదని ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాలో ప్రభుత్వం నగదు జమ చేస్తుందని చెప్పారు. నియోజకవర్గ పరిధిలో 48 వేల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద రూ. 72 కోట్ల నగదు జమ చేసామని వివరించారు. తల్లిదండ్రుల ఆలోచన విధానాలు మారాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మాత్రమే క్వాలిఫైడ్ విద్య విద్యార్థులకు అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఏటా రూ. 1 లక్ష 30 వేలు ఖర్చు చేస్తుంది అని వెల్లడించారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి గబ్రూనాయక్, మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి,మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు యాదవ్, పార్టీ నాయకులు కొమెర దుర్గారావు, కజ్జం సైదయ్య, గుండాల శ్రీనివాస్ యాదవ్,మాచర్ల వాసు, శాంతి, దుర్గా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జి ఓ నెంబర్ 3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయాలి
## ఆదివాసీ జెఏసి,ఆదివాసీ పార్టీ,



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్**
**తేది జూలై 24అల్లూరి జిల్లా పాడేరు**
జి ఓ నెంబర్ 3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయాలని
ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి,భారత్ ఆదివాసీ పార్టీ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యరాణి ద్వారా వినతిపత్రం అందజేసారు.1/70 భూబదాలయింపు నిషేధ చట్టం సవరణ చేయాలని 1672 మంది గిరిజనేతరులు సుప్రీంకోర్టులో కేసు వేసిన నేపథ్యంలో రాష్ట్రంలో ఆదివాసీలు పెద్ద ఎత్తున ర్యాలీలు,ధర్నాలు చేస్తూ సుప్రీంకోర్టు కోర్ట్ కొట్టివేసిన జిఓ నెంబర్ 3 స్థానంలో జిఓ నెంబర్ 3 ఇస్తానన్న చంద్రబాబు నాయడు ఎన్నికల హామీని నెరవేర్చలని, అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్ 1 పెట్టాలని డిమాండ్ చేస్తున్న విషయం విదితమే. రాష్ట్రంలో ఆదివాసీల ఆందోళనలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదివాసీ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి, కమీషనర్, డైరెక్టర్ లను ఆదేశించగా,ఈ నెల 22న విజయవాడలో గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయంలో ఆదివాసీ సంఘాలతో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర చైర్మన్, విశ్రాంతి ఐఎఎస్ డాక్టర్ తమర్బ బాబురావునాయుడు మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాలలో గిరిజనులకు ఉన్న రిజర్వేషన్స్ చెప్తూ ఆంధ్రప్రదేశ్ లో ఆదివాసీలకు 6 శాతం రిజర్వేషన్ ఉండగా అరుణాచల్ ప్రదేశ్ లో 85,చత్తీష్ ఘర్ లో 32,జార్ఖాండ్ 26,ఒడిస్సా22.5 లక్షాదీవ్ లో 100,నాగాలాండ్, మేఘాలయాలో 80,లడక్ లో 95 శాతం ఉన్నాయని,ఆంధ్రప్రదేశ్ లో ఆదిమజాతి గిరిజనుల స్థితిగతులు ఎలా ఉన్నాయి, షెడ్యూల్ ఏరియాకు నాన్ షెడ్యూల్ ఏరియాలో గల అభివృద్ధిలో వ్యత్యాసం ఎలా ఉంది,రాజ్యాంగంలో మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం ఎలా ఉంది,షెడ్యూల్ ప్రాంతం పై గవర్నర్ కు ఉన్న ప్రత్యేక అధికారాలు తెలియజేస్తూ, ఆదివాసీల జీవన విధానం, ఆహార విధానం మిగతా వారి కన్నా ప్రత్యేకంగా ఉంటాయని, ఆదివాసీల అక్షరాస్యత మిగతా సమాజం కన్నా తక్కువని, ఆదివాసీ యువతకు ఉపాధి అవకాశాలు లేవని,జిల్లాల పునర్విభజనలో చాలా అన్యాయం జరిగిందని, పరిశ్రమలు లేవు ఉపాధి అవకాశాలు లేవు ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం జిఓ 3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేస్తే మంచిదన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి న్యాయ సలహాదారుడు కొవ్వాసి శ్రీనివాస్ మాట్లాడుతూ 1950 జనవరి 26 న జాతీయ గిరిజన పాలసీలో షెడ్యూల్ ఏరియాలో యువతకు శిక్షణ ఇచ్చి పరిపాలన చేయించాలని, బయట వారికి తీసుకొని రావొద్దని,ఉపాధ్యాయులను కూడా గిరిజన యువతతోనే నియమించాలని, డాక్టర్ ఉద్యోగాల వరకు గిరిజన ఉద్యోగులనే నియమించాలని చెప్పిందని, రాజ్యాంగంలో పేరా 5(1),5(2) ప్రకారం చట్టం చేస్తే సుప్రీంకోర్టు రద్దు చేయదని,పెసా చట్టం రాజ్యాంగంలో రాజ్యాంగమని అందులో వంద శాతం రిజర్వేషన్ ఉందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాస్ మాట్లాడుతూ జిఓ 3 ఉపాధ్యాయ నియామకాలదే కానీ జిఓ 3 రద్దు అయినా తర్వాత మిగతా ఉద్యోగాలు కూడా ఆదివాసీలకు ఇవ్వడం లేదని, ఉదాహరణకు పాడేరు మెడికల్ కాలేజీ లో ఉద్యోగాలు, అంగన్వాడీ లో ఉద్యోగాలు ఇవ్వలేదని వాటి పైన చర్యలు చేపట్టాలన్నారు. భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు మాట్లాడుతూ జిఓ3ని జిఓగా ఉంచేయడంతో సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, అలా కాకుండా జిఓ వచ్చిన తర్వాత చట్టం చేసి ఉంటే ఈ సమస్య వచ్చి ఉండేది కాదని,ముఖ్యమంత్రి, గిరిజనసంక్షేమ శాఖ మంత్రి హామీ ఇస్తున్నట్లు తిరిగి జిఓ తీసుకొస్తే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయాలని,షెడ్యూల్డ్ ప్రాంతంలో భూబదాలయింపు నిషేధ చట్టం(ఎల్టిఆర్ ఏక్ట్) అమలు చేయడంలో అధికారులు క్షేత్రస్థాయి నుండి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్డిసి)ల వరకు విఫలమౌతున్నారని, ఎల్టీఆర్ కేసులు నమోదు చేయడంలేదని, నమోదైన కేసులు విచారణ చేయడం లేదని అందుకే ఆంధ్ర, తెలంగాణాల నుండి 1672 మంది గిరిజనేతరులు 1/70 చట్టం పైన కేసు వేసారని, ఆ కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లీడు అవ్వాలని, టూరిజాన్ని బినామీలు నడిపిస్తున్నారని, బినామీ వ్యవస్థ మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మసాడ ఈశ్వర్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్ 1 లో చేర్చినందుకు ధన్యవాదములు, అలాగే జిఓ 3 స్థానంలో జిఓ తీసుకొచ్చి చట్టం చేయాలని కోరారు.అల్లూరి సీతారామరాజు జిల్లా చైర్మన్ రామరావుదొర మాట్లాడుతూ జిఓ3 రద్దుతో పాటు ఆదివాసీల భూముల రక్షణ కౌచమైనా 1/70 భూబదాలయింపు నిషేధ చట్టంపై గిరిజనేతరులు సుప్రీం కోర్ట్ కు వెళ్ళడంతో ఆదివాసీలు ఆందోళనలో ఉన్నారని,రద్దైన జిఓ3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని, 1/70 చట్టం కేసులో ప్రభుత్వం ఇంప్లీడ్ అవ్వాలని కోరారు.అనంతరం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకులు నిమ్మక జయరాజు, కొండెగొర్రె ధర్మరావు, కంగల శ్రీనివాస్,ముక్కయ్య, బాబి, లక్ష్మణ్ లతో పాటు రాష్ట్రంలో వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అధికారులు స్పందిస్తేనే సమస్యలు పరిష్కారం..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 24**
అధికారులు స్పందిస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. ప్రజలందించిన అర్జీలను పరిశీలించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అందించిన అర్జీలలో ఎక్కువ శాతం రెవిన్యూ, స్థలాల ఆక్రమణలు,కొత్త పింఛన్ల మంజూరు వంటి సమస్యలు ఉన్నాయి.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమ్మేళనం.





**పుల్లల చెరువు, జులై 25 జన సముద్రం న్యూస్.**

మండల కేంద్రమైన పుల్లల చెరువులోని పిఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమ్మేళనం శుక్రవారం ఘనంగా జరిగింది, ఈరోజు సందర్భంగా జరిగిన సమావేశానికి పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ముద్దా. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈరోజు సందర్భంగా ఇంచార్జి హెచ్ ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశన్ని రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాతిసుకొందాన్నారు. విద్యార్థులు పాఠశాల నుండి ఇంటికి వచ్చినపుడు పాఠశాలలో ఉపాధ్యాయులు ఏమి బోధించారు?హోమ్ వర్క్ ఏమి ఇచ్చారో తెలుసుకొని, వారిచేత చదివించడం, హోమ్ వర్క్ చేయించాలన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల చదువు పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పిల్లలు క్రమశిక్షణ, మంచి నడవడిక నేర్చుకో వాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఇష్టంతో పాఠశాలకు వచ్చి కష్టపడి చదవాళన్నారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ, విద్యార్థి దశ ఎంతో కీలకమైనదాని, క్రమశిక్షణ, మంచి నడవడిక నేర్చుకొని, కష్టపడి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వ రాయితీలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తుందాన్నారు. ఈరోజు కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పొట్ల. గోవిందు, మాజీ మండల కన్వీనర్ పయ్యావుల. ప్రసాద్, సీనియర్ నాయకులు శనగా. నారాయణరెడ్డి, బోగోలు. వెంకట సుబ్బారెడ్డి, ఉప్పల. హనుమంతరావు కేశనపల్లి. బక్కయ్య, కాయకోకుల ఇదేమ్మ, కె. ఎల్లయ్య, చైర్మన్ కొలకలూరి కృష్ణయ్య ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వ నరుడు మహాకవి గుర్రం జాషువా సేవలు మరువలేనివి :- డాక్టర్ కుక్కమూడి ప్రసాద్





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూలై 24;**

విశ్వ నరుడు మహాకవి గుర్రం జాషువా సేవలు మరువలేనివని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు.

శుక్రవారం మహాకవి గుర్రంజాషువా 55 వర్ధంతి సందర్భంగా ప్రసాద్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. గుర్రం జాషువా భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్నాడు జిల్లా వినుకొండ మండలం చాట్రాగడ్డపాడు గ్రామంలోని వీరయ్య, లింగమ్మ దంపతులకు 1895 సెప్టెంబర్ 28న జన్మించాడని, ఆయన బాల్యంలో చదువుకునే రోజుల్లో అనేక అవమానాలు ఎదుర్కొన్నాడని,

కవిత్వాన్ని ఆయుధంగా మలచుకొని సమాజంలోని సాంఘిక అసమానతలపై, కుల వివక్ష పై పోరాడిన మహాకవి గుర్రం జాషువా అని, ఆయన గబ్బిలం ఫిరదౌసి, కాంధీశీకుడు, కవి చక్రవర్తి, కవి కోకిల, కవితా విశారద అనే రచనలు చేసి పద్మ భూషణ్ బిరుదులను పొంది, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్నారని పేర్కొన్నారు.

# ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి ఆత్మహత్య న్యూటన్స్ కళాశాల హాస్టల్ లో చోటుచేసుకున్న ఘటన



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 24**

మాచర్ల మండలం అలుగురాజుపల్లి లోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.మార్కాపురం జిల్లా పెద్దవీడు మండలం భద్వీడు చర్లపల్లి గ్రామానికి చెందిన వెన్నా ప్రసాద రెడ్డి (20)న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్సి ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ప్రసాద రెడ్డి అలుగురాజుపల్లి లోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలోని హాస్టల్ లోనే ఉంటూ చదువుకుంటున్నాడు.శుక్రవారం ఉదయం ఎవరూ లేని సమయంలో ప్రసాద రెడ్డి ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు.సమాచారం అందుకున్న విజయపురిసౌత్ ఎస్ ఐ అశోక్ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.ఆత్మహత్య కు గల కారణాలను పోలీసులు విచారిస్తున్నారు.మృతుడి తండ్రి వెంకటరెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి





**మొగల్తూరు జూలై 24 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

పశ్చిమగోదావరిజిల్లా మొగల్తూరుమండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి శుక్రవారం రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవిత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్. శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ విచ్చేసారు. బండి ముత్యాలమ్మ ఆలయ ఇంచార్జ్ కార్య నిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో మంత్రి సవిత, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ కు ఘనస్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెగా పేరెంట్, టీచర్స్ మీట్

## ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి







**నరసాపురం జూలై 24 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ మీట్ 4.0 కార్యక్రమంలో భాగంగా బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ తో కలిసి నరసాపురం నియోజకవర్గంలోని తూర్పుతాళ్ళు జెడ్పీ హైస్కూల్, నక్కావారిపేట బాలికల బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, స్టేషన్‌పేట ఫిషర్‌మన్ బాలుర గురుకుల పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ముత్యాలపల్లిలోని శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవిత కి ఘన స్వాగతం పలికి, అనంతరం వారితో కలిసి ఆయా విద్యాసంస్థలకు చేరుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, మెగా పేరెంట్ టీచర్స్ మీట్ కార్యక్రమం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతోందని అన్నారు. విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, ఆరోగ్య పరిస్థితి, అభ్యాస సామర్థ్యాల గురించి తల్లిదండ్రులకు నేరుగా తెలియజేయడం ద్వారా వారి పిల్లల చదువుపై మరింత బాధ్యత పెరుగుతుందని, తల్లిదండ్రులు ఉపాధ్యాయు ల మధ్య సమన్వయం బలపడుతుందని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచన పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని నిరంతరం కష్టపడి చదవాలని సూచించారు. మత్స్యకార కుటుంబానికి చెందిన ఐఏఎస్ అధికారిని రేవు ముత్యాల రాజుని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సాధారణ కుటుంబ నేపథ్యం విజయానికి ఎప్పుడూ అడ్డంకి కాదని, లక్ష్యసాధన కోసం అంకితభావం, క్రమశిక్షణ, నిరంతర శ్రమ ఉంటే ఎవరైనా అత్యున్నత స్థానాలను అధిరోహించవచ్చని విద్యార్థులకు సూచించారు. అలాగే ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రతి విద్యార్థి భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

అనంతరంఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజకవర్గంలోని బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థలకు సంబంధించిన పలు కీలక అంశాలను బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవిత దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఉన్న బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్న కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు.

ఈ పాఠశాలలకు ప్రభుత్వం తరఫున తగిన స్థలాలను కేటాయించి, శాశ్వత భవనాల నిర్మాణంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవిత , నరసాపురం నియోజకవర్గంలోని గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సొసైటి సెక్రటరీ మాధవీలత, రాష్ట్ర ట్రైలర్ ల సంక్షేమ చైర్మన్ ఆకాశపు స్వామి,టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర మత్స్యకర అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి, మురళీకృష్ణ, జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ వలవల నాని మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విప్లవాత్మక మార్పులు: ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.






**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ,జూలై 24 గోపాలపురం**

రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పేర్కొన్నారు. గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన "మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ 4.0" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఆధునిక మౌలిక వసతులు, సాంకేతిక ఆధారిత బోధనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా అనేక విద్యా సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు కొనియాడారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో పనిచేయడం అత్యంత కీలకమని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఆదర్శంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదు్వకాశాలను తల్లిదండ్రులు, విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# శ్రీమత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా శాంతి హోమం

**మొగల్తూరు జూలై 24 జనసముద్రం**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం మోలపర్రు శ్రీ కనకదుర్గమ్మ బీచ్లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మత్యనారాయణస్వామి వారి ఆలయం నందు శుక్రవారం వారాహి నవరాత్రులు ముగింపు సందర్భంగా ఆలయ అర్చకులు ప్రవీణ్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా జరిపి అనంతరం శాంతి హోమాన్ని నిర్వహించారు.

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణానికి చెందిన రావూరి అనంత్ మరియు వారి కుటుంబ సభ్యులు మరియు భక్త బృందం సభ్యులు వందమంది, భక్తిశ్రద్ధలతో శాంతిహోమాన్ని సందర్శించి దర్శించుకున్నారు.

భీమవరం నరసాపురం పాలకొల్లు పరిసర ప్రాంత గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని శాంతి హోమంలో పాల్గొన్నారు. ఆలయా ఆవరణలో భక్తులకు భారీ అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. నలుమూలల



నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. ఆషాడ మాసం






తొలి ఏకాదశి పర్వదినమున పురస్కరించుకొని శనివారం ఉదయం ఆలయంలో అర్చకులు ప్రణీత్ కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# అక్రమంగా చెరువుల సాగు చెలామణి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జులై.24.**

మండలంలోని విన్నకోట, చంద్రాలలో వందలాది ఎకరాల చేపల, రొయ్యల చెరువులు నిబంధనలకు విరుద్ధంగా సాగు చేయటంలో చెలామణి అవుతున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండానే వందలాది ఎకరాల చెరువులను సాగు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అలాగే రెన్యువల్ చేయకుండా కూడా భారీగా చెరువుల సాగు చేస్తున్నా...పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తును కూడా చెల్లించటం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. రెన్యువల్ చేయకుండానే సాగు చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. రొయ్యల సాగు అనుమతికి కోస్టల్ అథార్టీ చెన్నై ద్వారా అనుమతులు పొందకుండానే సాగు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అనుమతులను ఖచ్చితంగా పొందటంతో పాటు రెన్యువల్ చేసుకోవలసిన చెరువులను వెంటనే చేసుకోవాలని కోరుతున్నారు. అక్రమంగా చెరువులను సాగు చేస్తే...న్యాయ స్థానాన్ని ఆశ్రయించనున్నామని హెచ్చరస్తున్నారు.



# విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు:ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం జూలై 24 జనసముద్రం ప్రతినిధి**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం పాతూరు దిరుసుమర్రు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లాస్థాయి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు తాహతకు మించి అప్పులు చేసి ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండాప్రభుత్వపాఠశాలల్లోచేర్పించాలన్నారు . ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎంతోమంది నేడు ఉన్నతస్థాయిలో స్థిరపడ్డారన్నారు.





ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని, ఏ విద్యార్థికి ఎలా బోధించాలో బాగా తెలుసునన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.

పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులువారి తల్లిదండ్రులు, గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ముటుకూరు జడ్పీ హైస్కూల్ లో జరిగిన పేరెంట్స్ - టీచర్స్ ఆత్మీయ సమావేశం





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, జూలై 24;**

ఏపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేరెంట్స్ – టీచర్స్ ఆత్మీయ సమావేశంను పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

ఈ కార్యక్రమానికి దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, టీచర్స్, కుక్కమూడి ప్రసాద్, మరియదాసు, పలువురు ప్రముఖులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేవీ డ్రెయిన్‌లోకి జారిపోతున్న గట్లు.







- రూ.30లక్షల తవ్వకాలు నీళ్లపాలేనా?...
- కట్టలు తెగి రోడ్లు పాడయ్యే ప్రమాదం....
- సాగునీటి సంఘ నేతల నిర్వాకం...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జులై.24.**

మండలంలోని కూరాడ విన్నకోట మురుగు కాల్వకు 2025లో రూ.30లక్షల ప్రభుత్వ నిధులతో తవ్వకాలను సాగునీటి సంఘాల వారు నిర్వహించారు. తీరా ఏడాది గడవక ముందే ఈ డ్రెయిన్ గట్లు కాల్వలోకి జారిపోతున్నాయి. డ్రెయిన్‌కు తవ్వకాల్లో గట్లను బలపరచక పోవటంతో ఈ దుస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. వేలాది ఎకరాలు ఈ డ్రెయిన్‌పై పెదలంక వరకు సాగవుతున్నాయని చెబుతున్నారు. ఏడాది కాకముందే గట్లు జారిపోతుంటే రూ.30లక్షల బిల్లులను ఎలా చెల్లిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ గట్లు కాల్వలోకి జారిపోవటంతో ఆ గట్టున ఉన్న రోడ్లు కూడా పాడయ్యే అవకాశాలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. వర్షాల్లో ఈ గట్లు మరింతగా బలహీనపడి కాల్వలోకి జారిపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెబుతున్నారు. వెంటనే ఈ పనులు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై డ్రైనేజీ ఏఈ మోర్ల భోగేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా కేవీ డ్రెయిన్‌కు గట్లు జారిపోయిన అంశం తన దష్టికి రాలేదన్నారు. వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నిబంధనలకు నీళ్లు...

**కోటప్రోలు నాగు, వైఎస్సార్ సీపీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ**

కేవీ డ్రెయిన్ తవ్వకాల పనుల్లో నిబంధనలకు నీళ్లు వదిలారు. ఇంజినీరింగ్ అధికారులు సాంకేతికంగా ఆ కాల్వ పనుల్లో పటిష్టంగా కట్టలు వేయకుండా తూతూ మంత్రంగా పనులు చేయించారు. మొక్కుబడిగా పనులు చేయటంతోఆకట్టలుకాల్వలోకిజారి పడిపోతున్నాయి. వెంటనే డ్రైనేజీ అధికారులు చర్యలు తీసుకోకపోతే రైతుల నుంచి ఆందోళనలు తప్పవు.

ప్రజా ధనం నీళ్లపాలు... కె.శ్రీనివాసరరావు, చినగొన్నూరు రైతు ప్రజా ధనాన్ని నీళ్లపాలు చేశారు. లక్షలాది రూపాయలను అడ్డదిడ్డంగా చేసిన పనులకు బిల్లుల రూపంలో చెల్లించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలి. పటిష్టంగా వేయవలసిన కాల్వ గట్లను పైపైనే వేసి చేతులు దులుపుకోవటంతోనే జారిపోయాయి. రాబోయే వర్షాకాలంలో ఆ గట్లు మరింతగా డ్రెయిన్‌లోకి జారిపోయే అవకాశాలున్నాయి.

# వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు



**జనసముద్రం న్యూస్, మెట్‌పల్లి ప్రతినిధి జూలై 24:**

మెట్‌పల్లిలోని వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్‌లి ఆధ్వర్యంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల లిచైర్మన్ శ్రీహరి సార్ మరియు కరస్పాండెంట్ వేణుగోపాల్‌సార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మి అమ్మవారికి బోనాలు సమర్పించిలి, అమ్మవారి కరుణా కటాక్షాలు కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మన్ శ్రీహరి సార్, కరస్పాండెంట్ వేణుగోపాల్ సార్ మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని వాటిని భావితరాలకు అందించేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో,ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకున్నారు.

# చేగుండపల్లి ఆశ్రమ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్ ఘనంగా

- విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు
- ఉపాధ్యాయుల భాగస్వామ్యం కీలకం కొవ్వాసు జగదీశ్వరి



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూలై 24,**

ఏలూరు జిల్లా, పోలవరం మండలం, చేగుండపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాలలోని మౌలిక వసతులు, క్రీడా రంగంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే అంశాలపై సమగ్రంగా చర్చించారు, కొవ్వాసు. జగదీశ్వరి మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని సూచించారు, పాఠశాల అభివృద్ధికి అవసరమైన అంశాలను పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు,

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్‌దాస్, బోధన, బోధనేతర సిబ్బంది, ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, స్కూల్ చైర్మన్ ముచ్చిక రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సీతామహాలక్ష్మి, స్కూల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, ముచ్చిక శివకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవరస నటుడు కైకాల నడయాడిన నేల కౌతవరం.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.24.**

నాటి నుంచి ఈనాటి వరకూ తెలుగు సినీ వినీలాకాశంలో ప్రేక్షకులకు నవరస నటనా సార్వభౌమ కైకాల సత్యనారాయణ అంటే తెలియని వారుండరు. శనివారం ఆయన జయంతి. కైకాల సినీ నటుడిగా అందరికీ ఆయన సుపరిచితులే. కష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం కౌతవరంలో పుట్టి పెరిగిన కైకాలకు ఈ ప్రాంత వాసులకు మాత్రం ఆయన తమలో ఒకడిగా ఆ నాటి తరం నుంచి ఇప్పటి వారి వరకు తెలుసు. సినీ వినీలాకాశంలో పౌరాణిక, సాంఘీక, జానపద, హాస్య, ప్రతి నాయక వంటి పాత్రలను ధరించి నవరస నటనా సార్వభౌమునిగా ఖ్యాతి గడించారాయన. కంచు కంఠం, ఆరడుగుల ఆజానబాహుడిగా భారీ ఖాయంతో 1959లో మద్రాసుకు వెళ్లిన ఆయనకు డీఎల్ నారాయణ పరిచయం అయ్యారు. అదే ఏట సిపాయి కూతురులో వేషం ఇస్తే అది ఫ్లాప్ అయ్యింది. 1960లో సహస్ర శిరచ్ఛేద పాత్రలో యముడిగా నటించారు. ఎన్టీఆర్‌ను పోలిన ఆయన రూపు రేఖలు ఎన్టీఆర్‌తో 12సినిమాల్లో డబల్ ఫోజ్‌కు ఉపయోగపడ్డాయి. విఠలాచార్య ఆయన్ను ప్రతి నాయకుడిగా కనకదుర్గా పూజా మహిమలో పరిచయం చేశారు. అంతే అప్పట్నించి అన్నీ ఎక్కువగా ఆయనకు ప్రతినాయకుడి పాత్రలే లభించాయి. క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలకు సంపూర్ణతను చేకూర్చాలంటే ఒక్క కైకాలకే సాధ్యమైంది. ఎస్వీఆర్ వేసిన అన్ని పాత్రలను ఆయన ధరించారు. యముడిగా యమలీల, యమగోల మంచి పేరు సంపాదించుకున్నారు. తండ్రిగా, తాతగా, రాజకీయ నాయకుడిగా, రౌడీగా, పోలీస్ ఆఫీసర్‌గా ఒకటేమిటి ఆయన ఏ పాత్ర వేస్తే ఆ పాత్రలో ఇమిడిపోయేవారు. ఆయన రమా ఫిలింస్ అనే పేరిట సొంత నిర్మాణ సంస్థను స్థాపించి కొదమసింహం, బంగారు కుటుంబం, ముద్దుల మొగుడు సినిమాలను నిర్మించారు.

కౌతవరంలో పుట్టిన కైకాల...

కైకాల నడియాడిన నేల కౌతవరం. కైకాల లక్ష్మీనారాయణ, సీతారావమ్మ దంపతులకు 1935 జూలై 25న ఆయన జన్మించారు. కౌతవరంలోప్రాథమికవిద్యాభ్యాసం ప్రారంభించారు. ప్రాథమికోన్నత విద్యను నిత్యం కౌతవరం నుంచి కాలినడకన వెళ్లి గుడ్లవల్లేరు ఎస్ఈఆర్ఎమ్ హైస్కూల్లో అభ్యసించాయన. ఆయనతో పాటు మాజీ మంత్రి పేర్ని నాని తండ్రి, దివంగత మాజీ మంత్రి పేర్ని కష్ణమూర్తి ఇదే హైస్కూల్లో విన్నకోట నుంచి వచ్చి చదువుకున్నారు. కైకాలకు చెందిన స్నేహితుల్లో కష్ణమూర్తి ఒకరు. ఆ తర్వాత ఉన్నత విద్యను గుడివాడ, విజయవాడలో కైకాల కొనసాగించారు. 1960లో నాగేశ్వరమ్మతో ఆయనకు వివాహం జరిగింది. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 2022 డిసెంబరు 23వ తేదీన ఆయన మతి చెందారు. ఆయన మరణానంతరం కౌతవరంలో కైకాల మధుర స్మతులకు గుర్తుగా 2025 మే 25న భారీ విగ్రహాన్ని గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్నారు.



చిన్ననాటి మధుర స్మతులు ఎన్నెన్నో....

కైకాల చిన్ననాటి నుంచే నాటకాలపై మక్కువ చూపారు. ఆజానబాహుడు కావటంతో ఆయన్ను తన స్నేహితులు సినిమా యాక్టర్‌లా ఉన్నావంటూ ప్రోత్సహించారు. తాళ్లూరి వెంకట నారాయణ చెరువు అన్నా...ఆ చెరువు గట్టునే ఉండే మర్రి చెట్టు అన్నా ఆయనకు ఎంతో ప్రియం. మర్రి చెట్టు కింద కూర్చోవటం ఆయనకు ఎంతో ఇష్టం. ఆ చెరువులోని చేపలను ఆయన ఎంతో ఇష్టంగా తినేవారని గ్రామస్తులు చెబుతున్నారు. తన స్నేహితులతో మంచి బెల్లం, పప్పు చెక్కను సరదాగా తినటం ఆయనకు ఎంతో ప్రీతిపాత్రం.

సినీ రంగం నుంచి రాజకీయ రంగం వైపు...

ఎన్టీఆర్ స్ఫూర్తితో 1996లో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందారు. ఆయన కౌతవరంలో తమ తాతయ్య కంభంమెట్టు రామయ్య పేరిట ప్రభుత్వ ప్రసూతి కేంద్రాన్ని కూడా గ్రామంలో ప్రభుత్వ సహకారంతో స్థాపించారు. అనంతరం ఎంపీగా పని చేసిన ఆయన సుమారు రూ.40లక్షల ప్రభుత్వ వ్యయంతో కొత్త ఆసుపత్రిని కూడా ఏర్పాటు చేసేందుకు కషి చేసి స్వ గ్రామస్తుల నుంచి మన్ననలు పొందారు. కౌతవరం చేవెంద్ర రోడ్డు నిర్మాణం కూడా ఆయన చలవేనని అంటున్నారు గ్రామస్తులు.

బిరుదులు ఎన్నో...

అనంతపురంలో ఆయనకు నటశేఖర బిరుదు, కావలి సాంస్కతిక సంఘం వారు నటప్రపూర్ణ బిరుదులను అందించారు.

28పౌరాణికాలు, 55జానపదాలు, తొమ్మిది చారిత్రాత్మక చిత్రాలను 200మంది పైగా డైరెక్టర్లతో పని చేశారు. 223చిత్రాలు శత దినోత్సవాలు, 59చిత్రాలు అర్ధ శత దినోత్సవాలు జరుపుకున్నాయి. ఎప్పటికైనా పాజిటివ్ నుంచి నెగిటివ్ క్యారెక్టర్ వరకు కైకాలకే సాధ్యంమవుతుందని ఆయన అభిమానులు చెబుతున్నారు. ఆయన ఆరోగ్యం బాగుండే సమయంలో కౌతవరం అరుదుగా వచ్చేవారు. గత 20ఏళ్ల క్రితం అయితే దగ్గర షూటింగ్ ఉన్న ప్రతి సారి గ్రామంలోకి వచ్చి తమ స్నేహితులతో షూటింగుల్లో ముచ్చట్లు చెప్పేవారు. అరుంధతి సినిమాతో ఆగిన ఆయన మహేష్‌బాబు నటించిన మహర్షిలో చివరి సారిగా నటించారు.

# పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకంగా ప్రసంగించి అందరినీ మైమరిపించి: చైర్మన్ సుబ్రహ్మణ్యస్వామి



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూలై 24 నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు**

ఆంధ్రప్రదేశ్ పలు ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన పేరెంట్స్ మీటింగ్4.0 విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక ఆత్మీయ సమావేశం కు శ్రీకారం చుట్టిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు వారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ తల్లికి వందనం రెండవ సంవత్సరం క్రమం తప్పకుండా విడుదల చేసిన సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల పేరెంట్స్ మీటింగ్ 4.0 సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి వారి స్వగ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశంలో తిరుపతి జిల్లా డిప్యూటీ డీఈవో ముఖ్య అతిథులుగా ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేతముక్కా రూపానంద రెడ్డి వారి శ్రీమతి ధర్మపత్ని ముక్క వరలక్ష్మి రెడ్డి ముఖ్య అతిథిగా ముక్కా వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్న రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ వారు టిడిపి మండల అధ్యక్షులు ముక్క సాయి వికాస్ రెడ్డి వారు పలువురు విద్యాశాఖ అధికారులు ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సమావేశంలో ప్రసంగించుటకు ప్రత్యేక ఆహ్వానం ద్వారా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రసంగించడం జరిగింది . అందులో భాగంగా వీరి ప్రసంగం విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను అతిధులను మయమరిపించే విధంగా ప్రసంగించడం జరిగిందని విద్యార్థులు ప్రత్యేకంగా తెలిపారు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ఓబులవారిపల్లె మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లి 02 ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధాన దాతగా విద్యార్థుల సంరక్షకుడిగా చైర్మన్ గా పాఠశాల అభివృద్ధి కొరకు 2006వ సంవత్సరము నుండి పేరెంట్స్ విద్యా కమిటీ చైర్మన్ బాధ్యతలు తన భుజస్కందాలపై మోస్తూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల నమోదుకు ఎనలేని కృషి చేస్తూ పేద విద్యార్థులకు దాతల ద్వారా బట్టలు మరియు ప్రభుత్వం ద్వారా అందించిన బట్టలకు స్టిచ్చింగ్ చార్జి తల్లికి వందనం అందని పేద విద్యార్థులకు ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా బట్టలు కుట్టికూలీ పేద విద్యార్థుల తల్లి ముక్క వరలక్ష్మి రెడ్డి ద్వారా పదిమంది విద్యార్థులకు విరాళం నేరుగా టైలర్ కు అందించే ఏర్పాటు చేయడం పాఠశాల అభివృద్ధికి దినదినాభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఎన్నో పాఠశాలల్లో ప్రత్యేకంగా తల్లికి వందనం ప్రసంగం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రసంగించడం విద్యార్థుల తల్లిదండ్రులను మైమరిపించి ఆనంద ఉత్సాహపరిచిన చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram